18 వ వసంతంలోకి

సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

బుధవారం 4 సెప్టెంబర్ 2024 పేజీలు 10

# ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ బాధ్యత....

- కింగ్ కోఠి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన ఆరోగ్య మంత్రి
- వార్డు వార్డు పరిశీలించి అందుతున్న సేవలపై ఆరా
- వైద్యం, విద్య ప్రతి పేదవానికి అందాలి
- గ్రామీణ ప్రాంత ఆసుపత్రులను పటిష్టపరుస్తాం
- వారం రోజుల్లో గాంధీ ఆసుపత్రిలో హాస్టల్ కోసం శంకుస్థాపన
- ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ





హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మంగళవారం కింగ్ కోఠి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్, ఆర్ ఎం ఓ డాక్టర్ సాధనలు మంత్రికి పుష్పగుచ్చాన్ని అందజేసి స్వాగతం పలికారు. అనంతరం అధికారులతో కలిసి ఆసుపత్రిలోని ప్రతి వార్డును సందర్శించారు. ఫీవర్, ప్రసూతి, పీడియాట్రిక్, ఆంటీనెంటల్ వ్యాయామశాల తదితర వార్డులను సందర్శించారు. రోగులను పలకరించి వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. మిగతా 2లో

## హిమాయత్‌సాగర్ జలాశయాన్ని పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వాతావరణ శాఖ ఉత్తర తెలంగాణ ప్రాంతాన్ని రెడ్ ఆలర్ట్‌ను ప్రకటించినందున భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం మంత్రి హిమాయత్‌సాగర్ జలాశయాన్ని రాజేంద్రనగర్ ఏమ్మెల్యే ప్రకాష్‌గౌడ్,హైదరాబాద్,రంగారెడ్డి జిల్లా కలెక్టర్లు అనుదీప్ దురిశెట్టి,శశాంక్‌లతోకల్సి పరిశీలించారు. ఒక్క వర్షం వచ్చిన హిమాయత్‌సాగర్ జలాశయం పూర్తిగా నిండిపోతుందని,జలాశయం నిండితే కింద ఉన్న ప్రాంతాలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని హైదరాబాద్,రంగారెడ్డి జిల్లా కలెక్టర్లకు మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒక వర్షం పడితే పూర్తిగా 5వేల క్యూ సెక్కుల నీళ్లు వస్తే,10 గంటల్లో జలాశయం నిండి ఓవర్ ఫ్లో అవుతుందని ప్రభుత్వం తరపున అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నామని, మిగతా 2లో

## మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన సమీక్ష సమావేశం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన కమీషనర్ సౌజన్య, మేనేజర్ పవన్ కుమార్, ఎన్ఎంసి ఆయా విభాగాల అధికారులతో కలిసి మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పనులు, పెండిగ్ దశలో ఉన్న పలు నిర్మాణ అభివృద్ధి పనులు, అవసరమైన మౌలిక సదుపాయాల పనులు వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. వర్షాకాలం దృష్ట్యా కార్పొరేషన్ పరిధిలో రోడ్లు, డ్రైనేజ్లు, ఎస్ ఎన్ డి పి నాలా వ్యవస్థ, ట్రాఫిక్ ఇబ్బందులు, రోడ్ ప్యాచ్ వర్క్స్, దోమల ఫాగింగ్, పెరిగిన చెట్లు వాటి నిర్మూలన, విద్యుత్ తీగలు, స్తంభాలు, మిగతా 2లో

# వరద ముంపు నివారణకు చర్యలు

- జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట
- వరద ముంపుకు గురైన ప్రాంతాలను సందర్శించిన కమిషనర్



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):వరద ముంపు నివారణకు నాలా పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి జోనల్ కమిషనర్లకు ఆదేశించారు. మంగళవారం కూకట్ పల్లి జోన్ లో జిహెచ్ఎంసి కమిషనర్ పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించి వరద ముంపు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మైసమ్మ చెరువు, ఐ డి ఎల్ చెరువు,సఫ్దర్ నగర్ లో వరద ముంపు ప్రాంతాలను పరిశీలించారు. సఫ్దర్ నగర్ లో వరద ముంపుకు గురైన ప్రాంతాన్ని పర్యటించి ఆమె ప్రజలతో మాట్లాడారు. మిగతా 2లో

# వరద ముంపు నివారణకు చర్యలు





**మొదటిపేజీ తరువాయి...** ఇక ముందు వరద ముంపుకు గురి కాకుండా నాలా పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు.ముంపుకు గురైన కాలనీ వాసులకు సురక్షిత త్రాగు నీరు సరఫరా చేయాలని, దోమల నివారణకు ఏ ఎల్ ఓ, ఫాగింగ్ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. వ్యాధులు ప్రబలకుండా అవసరమైన చోట హెల్త్ క్యాంపు లు ఏర్పాటు చేయాలని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని అధికారులకు ఆమె సూచించారు. ఐ డి ఎల్, మైసమ్మ చెరువుల వద్ద గణేష్ నిమజ్జనంకు ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంట కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్, యస్ ఈ చిన రెడ్డి డి సి లు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన సమీక్ష సమావేశం



**మొదటిపేజీ తరువాయి...** వరద, మురుగు నీటి తొలగింపు చర్యలు, పురాతన నిర్మాణ సముదాయాల పట్ల జాగ్రత్త, డెంగ్యూ, మలేరియా వ్యాధుల పట్ల ప్రజలలో అవగనహ, వినాయక చవితి ఉత్సవాలు నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిమజ్జనం చేయు చెరువులు, అక్కడి ఏర్పాట్లు వంటి పలు కీలక అంశాలపై ఆయా విభాగాల అధికారులతో సమీక్ష సమావేశంలో చర్చించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సంభధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు చిట్ల దివాకర్, రాజేశ్వరీ చౌదరి, కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేశ్ ముదిరాజ్, ఎన్ఎంసి ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనానికి చెరువులను సిద్ధం చేయాలి : మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):గణేష నిమజ్జనానికి అవసరమైన అన్ని వసతులతో సఫిల్ గూడ చెరువును సిద్ధం చేయాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సంబంధిత అధికారులకు ఆదేశించారు.మంగళవారం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సికింద్రాబాద్ జోన్ సఫిల్ గూడ మినీ ట్యాంక్ ను పరిశీలించారు. శానిటేషన్ పరిస్థితి, రోడ్ల స్థితిగతులను తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయా అధికారులకు గణేష నిమజ్జన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. సెప్టెంబర్ 7 నుండి 17 వరకు గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని, గణేష్ నిమజ్జనానికి సఫిల్ గూడ చెరువు వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ సజావుగా జరగాలని, ఎలాంటి ఫిర్యాదులు రావద్దన్నారు. క్షేత్ర పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పై నిరంతరం పర్యవేక్షణ చేయాలని శానిటేషన్ అధికారులకు సూచించారు.

డార్క్ స్పాట్స్ వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా లైటింగ్, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, రాత్రి సమయంలో సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులకు సూచించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ర్యాలీ కొనసాగే రహదారులు బాగుండేలా చర్యలు చేపట్టాలని, రోడ్లపై పాట్ హోల్స్ లేకుండా వెంటనే పూడ్చాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా చెట్టు కొమ్మలను కత్తిరించాలని, చెరువు వద్ద బోట్ ను అందుబాటులో ఉంచాలని, స్ట్రీట్ లైట్స్ వెలిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. భక్తులకు త్రాగు నీరు, తదితర కనీస సౌకర్యాలు, కల్పించాలని అధికారులకు సూచించారు. ఎక్కువ మొత్తంలో మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని, నిమజ్జన సమయంలో సంబంధిత సర్కిళ్లలో 24 గంటలు పనిచేసేలా కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు ఇప్పటివరకు పూర్తి చేసిన పనులను మేయర్ కు వివరించారు.

### సఫిల్ గూడ చెరువును పరిశీలించిన మేయర్





జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఉత్సవ కమిటీ మేయర్ దృష్టికి తీసుకువచ్చిన ఆయా సమస్యలను పరిష్కరించడంలో ప్రత్యేక చొరవ చూపినందుకు ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ మేయర్ కు ధన్యవాదాలు తెలిపారు.

ఈ తనిఖీలో మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి తో పాటు జోనల్ కమిషనర్ రవి కిరణ్, డిప్యూటీ కమిషనర్ రాజు, పోలీస్, శానిటేషన్, లేక్స్, ఎంటమాలజీ, వైద్య ఆరోగ్యశాఖ, ఇంజనీరింగ్, తదితర విభాగాల అధికారులు, కార్పొరేటర్ శ్రావణ్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## హిమాయత్‌సాగర్ జలాశయాన్ని పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**మొదటిపేజీ తరువాయి...** ఏక్కడకూడా ఇబ్బందులు లేకుండా అధికార యంత్రాంగం నిరంతరం ప్రజలను అప్రమత్తం చేస్తుందన్నారు. ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్న పరిస్థితుల్లో వారిని కోరుతున్న ఇది విపత్కర సమయం ఇది రాజకీయాలకు సమయంకాదన్నారు. రాజకీయాలు అసెంబ్లీ వేదికనో,ఎన్నికలు వచ్చినప్పుడు చూసుకుందామని,ప్రజలు కష్టాల్లో ఉన్నారని,ఒకరు అమెరికాలో ఉండి,మరోకరు ఫామ్ హౌస్‌లో ఉండి ట్విట్టర్ వేదికా విమర్శలు చేయడం వారికి తగదన్నారు. ఈరోజు మరణాలు అన్ని ప్రమాదవశాత్తు జరిగాయని,ఏక్కడ కూడా ప్రభుత్వం నిర్లక్ష్యంవల్ల జరిగినవి కావన్నారు. చనిపోయిన కుటుంబాలను ఆదుకోవాలని వారిని 5లక్షల ఏక్స్‌గ్రేషియా ఇస్తున్నామని,భారీ వర్షాలవల్ల ఇబ్బందులు కలుగకుండా అందరిని అప్రమత్తం చేస్తున్నామన్నారు. ప్రభుత్వ యంత్రంగా అంతా హెడ్ క్వార్టర్స్ వదిలిపెట్టకుండా నిరంతరం 24 గంటలు పనిచేస్తున్నారని,ముఖ్యమంత్రిగారుకూడ ఖమ్మంవెళ్ళి అక్కడ పర్యటించి రాత్రి అక్కడే ఉన్నారని ఆయన చెప్పారు. ఉదయం మహబూబాబాద్‌వెళ్ళి అన్ని పర్యవేక్షిస్తున్నారని, భారీ వర్షాలవల్ల లక్షలాది ఏకరాల్లో పంట నష్టం జరిగిందని, ప్రాథమిక అంచనామేరకు 5వేల కోట్ల రూపాయలపైన నష్టం జరిగిందని ఆయన చెప్పారు. జాతీయ విపత్తుగా తీసుకుని తక్షణం అంచనాలు తర్వాత ముందు 2వేల కోట్లు ఆర్థిక సహకారం చేయాలని కేంద్రానికి కోరడం జరిగిందన్నారు. పంట నష్టానికి,ప్రాణ నష్టానికి,ఆర్థిక నష్టానికి సంబంధించి ప్రభుత్వ పంచాయతీ రాజ్ రోడ్లు,ఆర్. అండ్ బి.రోడ్లు భారీగా దెబ్బతిని తీవ్ర నష్టం జరిగిందన్నారు. గతంలో ఇలాంటి ప్రకృతివస్తే హైదరాబాద్ ప్రజలకు అమౌంట్‌కూడా ఇయ్యని పరిస్థితి ఉండేదని,కరీంనగర్ జిల్లా కొండగట్టులో 69 మంది చనిపోతే,కనీసం ఒక్కరూకూడా వచ్చి పరామర్శించని పరిస్థితి నెలకుందని ఆయన పేర్కొన్నారు. మానవీయ కోణంలేని మీరు,మమ్మల్ని అడిగే ముందు మీరు గత ప్రభుత్వ పరిపాలనను చూసుకోవాలని, భారీ వర్షాల నేపథ్యంలో అవసరమైతే తప్ప బయటకు రావద్దని మంత్రి ప్రజలను కోరారు. వర్షాలు ఇప్పుడు ఉపశమనం కలిగించిన వాతావరణ శాఖ ఉత్తర తెలంగాణ జిల్లాల్లో రెడ్ ఆలర్ట్ ప్రకటించిందన్నారు. 33 జిల్లా కలెక్టర్లు గ్రామ కార్యదర్శినుంచి మొదలు సి.ఎస్.వరకు 24 గంటలు పనిచేస్తున్నారని ఆయన చెప్పారు. ఏక్కడైనా ఆపద ఉన్న విపత్తు కలిగితే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశాం,స్థానిక ప్రజా ప్రతినిధులు,ఏమ్మెల్యేలు,ఏం.పి.లు అందరూ అప్రమత్తంగా ఉన్నారని,అందరం కల్సి కేంద్రంను అడుగుదాం బడ్జెట్ లాగ మొండి చేయి చూపకుండా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏమ్మెల్యే ప్రకాష్‌గౌడ్,బండ్లగూడ మేయర్ లతా ప్రేమ్‌గౌడ్,హైదరాబాద్,రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు అనుదీప్ దురిశెట్టి, శశాంక్,ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ బాధ్యత....

**మొదటిపేజీ తరువాయి...** ఆసుపత్రిలో పరిశుభ్రత, రోగులకు అందిస్తున్న ఆహారం, మందులు, డాక్టర్ల పనితీరుపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సూపరింటెంట్ ప్రతిరోజు నమోదు అవుతున్న అవుట్ పేషెంట్ల లిస్టు, అందిస్తున్న సేవలు, అందుబాటులో ఉన్న వైద్యుల వివరాలను మంత్రికి వివరించారు. ఆసుపత్రి సేవలపై సంతృప్తిని వ్యక్తం చేసిన మంత్రి విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత అన్నారు. సీజనల్ జ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలనీ కోరారు. విద్య, వైద్యం రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి అందాలని తెలిపారు. రాబోయే కాలంలో 85 నుంచి 90% రోజులు గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణానికి వచ్చే అవసరం లేకుండా గ్రామీణ ప్రాంత ఆసుపత్రులను పటిష్ట పరుస్తామని పేర్కొన్నారు. రూరల్, సెమీ రూరల్ ,అర్బన్ ఆసుపత్రులపై ప్రభుత్వం సంపూర్ణ అవగాహనతో ఉందని చెప్పారు. పేదలు పట్టణానికి కేవలం సూపర్ స్పెషాలిటీ ట్రీట్మెంట్ కోసమే రావాలన్నారు. గాంధీ ఆసుపత్రిలో వైద్య విద్యార్థుల కోసం సుమారు రూ. 70 కోట్ల అంచనాతో హాస్టల్స్ నిర్మించనున్నట్లు తెలిపారు. ఐ వి ఎఫ్ సెంటర్స్ సమస్య రాష్ట్రంలో గత ఆరేళ్లుగా ఉందని అన్నారు. రానున్న ఏడు నుంచి పది రోజుల్లో ఐ వి ఎఫ్ కేంద్రాలను ప్రారంభిస్తామని ,ఆపరేషన్ థియేటర్ల కోసం శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలోని ఆయుష్ డిపార్ట్మెంట్ వారి ఆయుర్వేద ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ వైద్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టియాన, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, డీఎంఈ డాక్టర్ వాణి, జిల్లా డి ఎం హెచ్ ఓ డాక్టర్ వెంకట్, ఆయుర్వేద వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ రావు, డా. రామదాస్, బేగం తదితరులు పాల్గొన్నారు

## నూతన కమిషనర్ సౌజన్యని కలిసిన బిజెపి శ్రేణులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, బీజేపీ పార్టీ జిల్లా నాయకులు మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమీషనర్ సౌజన్యని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ కన్వీనర్ సుబ్బారావు, కో కన్వినర్ రచ్చ చక్రధర్, బీజేపీ జిల్లా బిల్డర్స్ సెల్ కన్వీనర్ పద్మప్రసాద్, జాయింట్ కన్వినర్ అశోక్, ఉత్సవ కమిటీ సభ్యులు మురళి, సత్యనారాయణ, నాగు తదితరులు పాల్గొన్నారు.

# గీతమ్‌లో రీసెర్చ్ స్పేస్ ప్రారంభం




హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి : గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ (జీఎస్ టి)లోని ఇంజనీరింగ్ విభాగాల మధ్య ఆవిష్కరణలు, సహకారాన్ని పెంపొందించడానికి నెలకొల్పిన రీసెర్చ్ స్పేస్ ను జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ (ఎన్ఎండీసీ) జనరల్ మేనేజర్ (పరిశోధన-అభివృద్ధి) ఎస్.కె. చౌరాసియా లాంఛనంగా ప్రారంభించారు. ఇది మెకానికల్ ఇంజనీరింగ్, సివిల్, ఈఈసీఈ, సీఎస్ఈ విభాగాలకు ఉమ్మడి కేంద్రంగా పనిచేస్తుందని, ఆవిష్కరణ, పరిశోధనా నై పుణ్యాన్ని పెంచడానికి ఉపకరిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సాంకేతికను అంది పుచ్చుకుని మంచి ఆవిష్కరణలు చేయడా నికి దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆధ్యాపకులు ,పరిశోధక విద్యార్థులకు చౌరాసియా సూచించారు. ఈ అధునాత రీసెర్చ్ స్పేస్లో ఇరవై అత్యాధునిక కంప్యూటర్లను నెలకొల్పామని, ఒక్కొక్కటీ 13వ తరం ఇంటెల్ కోర్ ఐ7 ప్రాసెసర్లతో 4.5 గిగాహెడ్జ్ సామర్థ్యం, 8 జీబీ రామ్ పనిచేస్తాయని, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరక్టర్ కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ ని, రామశాస్త్రి వివరించారు. వినూత్న పరిశోధన, ఆచరణాత్మక అభ్యాసం ద్వారా ఇంజనీరింగ్ జ్ఞానం, నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఈ రీసెర్చ్ స్పేస్ ను అంకితం చేస్తున్నట్లు ఆయన చెప్పారు.ఈ ప్రారంభోత్సవంలో పలు విభాగాల అధిపతులు,పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పీఓడబ్ల్యూ నూతన కార్యవర్గం ఎన్నిక




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : పీఓడబ్ల్యూ నూతనకార్యవర్గాన్ని ప్రకటించారు. ప్రగతిశీల మహిళాసంఘం7వ మహాసభలు ముషీరాబాద్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు.జీ.అనసూయ(రాష్ట్ర అధ్యక్షురాలు),అందె మంగళప్రద(రాష్ట్రప్రధాన కార్యదర్శి)గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మార్క్స్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ ప్రకటన చేసారు. చట్టసభలో మహిళల ప్రాధాన్యత పెంచే రిజర్వేషన్‌చట్టం చేసి అమలు చేయాలని సూచించారుమహిళా హక్కుల సాధనకు ఉద్యమ కార్యచరణఉంటుందని నూతన అధ్యక్ష.ప్రధానకార్యదర్శులు పేర్కొన్నారు. మహిళాకళాశాలలు ,కో -ఎడ్యుకేషన్ కళాశాలలో మహిళాస్వావలంబన చైతన్యంపై నిరంతరం చైతన్యాన్ని కల్గించే కార్యక్రమాలు చేస్తామన్నారు.ప్రగతిశీల భావాల వ్యాప్తి, శాస్త్రీయ విద్యావిధానం పై కృషిచేస్తామన్నారు. మహిళలపై హింస, గృహ హింస అరికట్టబడాలని, చట్టాలు పటిష్టం గా అమలు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జాతీయ నాయకురాలు ఝాన్సీ పాల్గొన్నారు.

# 5న 'మధురోహలు' గ్రంథావిష్కరణ



ముషీరాబాద్/రవీంద్రభారతి, మేజర్‌న్యూస్ : రసమయి సంస్థ అధినేత డాక్టర్ ఎంకే రాము రచించిన 'మధురోహలు' కవితాసంపుటి ఆవిష్కరణసభ ఈనెల 5న సా.5గం.లకు రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నారు. డా.రమేశ్‌కుమార్,డా.కేవీ రమణాచారి, జస్టిస్ బి.చంద్రకుమార్, ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, నాగబాల డి.సురే శ్‌కుమార్, పీవీ సాయిబాబా, ఎంకేఆర్ ఆశాలత హాజరవుతున్నారు.డా.ఎంకే రాము రచించిన గీతాల గానం కే.రామాచారి నిర్వహణలో ఉంటుంది. ఈ సాహిత్యసభను విజయవంతం చేయాలని డా.ఎంకేరాము పేర్కొన్నారు.

## యువజన సంఘాలు సామాజిక సేవలో పాల్గొనాలి

### ★వివేకనంద యువజన సంఘం ఆత్మీయ సమ్మేళనం

కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 03): యువజన సంఘాలు సామాజిక సేవలో పాల్గొనాలని యువజన సంఘం పూర్వపు అధ్యక్షులు అమరవాది కృష్ణ గుప్త, ఎల్మటి దేవేందర్‌రెడ్డిలు అన్నారు. కందుకూరు మండలం దెబ్బడగూడ గ్రామంలో వివేకనంద యువజన సంఘం ఏర్పాటు చేసి 40 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం ప్రస్తుత అధ్యక్షులు కళ్లెం సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో యువజన సంఘం సభ్యులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం పూర్వపు అధ్యక్షులు మాట్లాడుతూ... నాడు సంఘం ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని నాటి జ్ఞాపకాలను గుర్తు చేశారు. మునుముందు యువ త ఐకమత్యంతో సేవా, సామాజిక కార్యక్రమాలు నిర్వహించి ఆదర్శంగా నిలవాలని సూచించారు.

# నేటి నుంచి నీటి నాణ్యత పై మెరుగైన పరీక్షలు

- వర్షాల నేపథ్యంలో తాగునీటి నాణ్యతపై జలమండలి ప్రత్యేక దృష్టి
- మూడంచెల్లో తాగునీటి క్లోరినేషన్ ప్రక్రియ
- నగరంలో ఇప్పటికే 8.80 లక్షల క్లోరిన్ బిల్లల పంపిణీ
- రెండో రోజూ బస్తీల్లో పర్యటించిన జలమండలి ఎండీ అశోక్ రెడ్డి




హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):నగరంలో ఇటీవల కురిన భారీ వర్షాల నేపథ్యంలో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి క్షేత్ర స్థాయిలో పర్యటించారు. రెండోరోజు మంగళవారం ఆయన హఫీస్ పేట్ లోని సాయినగర్, యూత్ కాలనీ, మజీద్ బండ, ఇజ్జత్ నగర్ ప్రాంతాలను అధికారులతో కలిసి గురువారం సందర్శించారు.

ఆయన మాట్లాడుతూ.. తాగునీటి సరఫరాలో తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. రెట్టింపు సంఖ్యలో శాంపిళ్లు సేకరించి పరీక్షించిన తర్వాత సరఫరా చేయాలన్నారు. క్లోరిన్ సైతం తగిన మోతాదులో ఉండేలా చూసుకోవాలని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో క్లోరిన్ మాత్రలు పంపిణీ చేయాలని సూచించారు. కలుషిత నీరు సరఫరా కాకుండా అన్ని చర్యలూ చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ముంపునకు గురైన ప్రాంతాల్లో మంచి నీటి ట్యాంకర్ల ద్వారా ప్రజలకు నీటిని సరఫరా చేయాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

మరోవైపు రోడ్లపై సీవరేజీ ఓవర్ ఫ్లో కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. మ్యాన్ హోళ్లు ఉప్పొంగితే వెంటనే పూడిక తీయాలని వివరించారు. వాటి నుంచి తీసిన వ్యర్థాల్ని (సిల్ట్) వెంటనే అక్కడ్నుంచి తొలగించాలని ఆదేశించారు. ఎక్కువ లోతు ఉన్న మ్యాన్హోళ్లపై మూతలు, సేఫ్టీ గ్రిల్స్ తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని, జలమండలి, జీహెచ్ఎంసీ వాటర్ లాగింగ్ పాయింట్లను నిత్యం పర్యవేక్షించాలని, డ్రైనేజీ పనులకు సంబంధించిన వ్యర్థాలను తక్షణం తొలగించాలని , అలాగే మంచి నీటి పైపు నాలా క్రాసింగ్ వద్ద చెత్త చేరకుండా జీఎంలు జాగ్రత్త వహించాలని సూచించారు. పనులు చేస్తున్నప్పుడు కచ్చితంగా సేఫ్టీ ప్రోటోకాల్ పాటించాలని, బారికేడ్లు తప్పనిసరిగా ఏర్పాటుచేయాలన్నారు.

వర్షాల నేపథ్యంలో తాగునీటి నాణ్యతపై ప్రత్యేక దృష్టి:

వర్షాల వల్ల తాగునీరు కలుషితం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎండీ అశోక్ రెడ్డి తెలిపారు. తాగునీటి నాణ్యతపై జలమండలి ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన పేర్కొన్నారు. జలమండలి సరఫరా చేస్తున్న తాగునీటిలో తగిన మోతాదులో క్లోరీన్ ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందుకోసం మూడంచెల క్లోరినేషన్ ప్రక్రియను అవలంభిస్తున్నామని చెప్పారు. మొదటి విడతగా వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ల(డబ్లూటీపీ) వద్ద క్లోరినేషన్ ప్రక్రియ జరుపుతున్నామన్నారు. రెండో దశలో మెయిన్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల(ఎంబీఆర్) వద్ద క్లోరినేషన్ చేస్తున్నట్లు తెలిపారు. చివరగా సర్వీస్ రిజర్వాయర్ల వద్ద బూస్టర్ క్లోరినేషన్ చేయిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు సరఫరా అవుతున్న నీటిలో కచ్చితంగా 0.5 పీపీఎం క్లోరిన్ ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నగర ప్రజలకు శుద్ధమైన నీరు అందించేందుకు ఐఎస్ఓ 10500 - 2012 ప్రకారం శాస్త్రీయంగా తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలను జలమండలి తీసుకుంటోందన్నారు.

బస్తీల్లో క్లోరిన్ బిల్లలు పంపిణీ:

నగరంలోని బస్తీలు, వరద ప్రభావిత ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో నీటి సరఫరాపై జలమండలి మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తోందని ఎండీ అశోక్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రాంతాల్లో కలుషిత నీరు సరఫరా కాకుండా చర్యలు తీసుకుంటోందన్నారు. ఇందుకుగానూ ప్రజలు ఇళ్లలో నిల్వ చేసుకున్న నీటి నాణ్యతపై కూడా దృష్టి పెట్టినట్లు తెలిపారు. నిల్వ చేసిన నీటిని శుద్ధి చేసుకోవడం కోసం ప్రజలకు క్లోరిన్ బిల్లలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. వరద ప్రభావిత ప్రాంతాలు, బస్తీలు, లోతట్టు ప్రాంతాల్లో ఇప్పటివరకు జలమండలి 8.80 లక్షల క్లోరిన్ బిల్లలను పంపిణీ చేసిందని ఆయన పేర్కొన్నారు. క్లోరిన్ బిల్లలను ఉపయోగించి నీటిని ఎలా శుద్ధి చేసుకోవాలనే విషయంపై కూడా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. నీటి ద్వారా ప్రబలే వ్యాధుల నివారణకు జలమండలి ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.

అందుబాటులో కస్టమర్ కేర్:

నగర ప్రజలు ఎలాంటి పరిస్థితుల్లోనూ మ్యాన్హోల్ మూతలను తెరవకూడదని ఆయన సూచించారు. ఎక్కడైనా మ్యాన్హోల్ మూత ధ్వంసం అయినా, తెరిచి ఉంచినట్లు తెలిస్తే జలమండలి కస్టమర్ కేర్కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే కలుషిత నీరు మరియు ఇతర సమస్యలకు జలమండలి కస్టమేర్ కేర్ 155313కి ఫిర్యాదు చేయాలని కోరారు.

సమన్వయం కోసం ప్రత్యేక కమిటీ:

వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు నగరంతో పాటు ఓఆర్ఆర్ పరిధిలోని వాటర్ లాగింగ్ పాయింట్లు, ఓవర్ ఫ్లో, కలుషిత నీరు తదితర అంశాలను పర్యవేక్షించడానికి ఎండీ అశోక్ రెడ్డి ఉన్నత స్థాయి అధికారులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసారు. ఈ కమిటీలో సర్కిల్ 4, రెవిన్యూ డైరెక్టర్ వి.ఎల్. ప్రవీణ్ కుమార్, సర్కిల్ 1, టెక్నికల్ డైరెక్టర్ రవి కుమార్, సర్కిల్ 5 ఆపరేషన్ డైరెక్టర్ 2 స్వామి, సర్కిల్ 4 ఆపరేషన్ డైరెక్టర్-1 విజయ రావు, సర్కిల్ 3,6(ఓఆర్ఆర్ పరిధి) పర్సనల్ డైరెక్టర్ సుదర్శన్ లు ఆ ఆయా ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తారు. అలాగే జిహెచ్ఎంసీ, హెచ్ హెచ్ఎండిఏ, విద్యుత్, శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ పనిచేస్తారు. ఈ పర్యటనలో ఎండీతో పాటు డైరెక్టర్ ఆపరేషన్స్-1 విజయ రావు, జీఎం బ్రిజేష్, డీజీఎం, మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిక నేపథ్యంలో ఎంపాక్స్ ముప్పు ఎదుర్కొనేందుకు లానెక్సెస్ రిలే, ఆన్ విర్కాన్

హైదరాబాద్, మేజర్ న్యూస్: మధ్య, తూర్పు ఆఫ్రికాలోపెరుగుతున్న ఎంపాక్స్ ఇన్ఫెక్ష న్ల దృష్ట్యా, ప్రపంచఆరోగ్య సంస్థ అంతర్జాతీయ ఆరోగ్యఅత్యవసర పరిస్థితిని ప్రకటించింది. స్పెషాలిటీ కెమికల్స్ కంపెనీ లానెక్సెస్ అందిస్తున్నక్రిమిసంహారిణి రిలైంఆన్ విర్కాన్ గతంలో"మంకీపాక్స్ వైరస్"గా పిలిచే ఎంపాక్స్ వైరస్పైప్రభావవంతంగా ఉంటుందని నిరూపించబడింది. వైరస్ పై ఈ ఉత్పాదన ప్రభావాన్ని నిర్ధారించేస్వతంత్ర పరీక్షల ద్వారా ఇది నిర్ధారించబడింది. "ముఖ్యంగా ఇన్ఫెక్షన్ వ్యాప్తి రేటు పెరుగుతున్నసమయాల్లో, లక్షిత రోగక్రిమిని చంపడా నికి నిరూపితప్రభావవంతమైన క్రిమిసంహారిణి ఎంపిక చాలాముఖ్యమైనది" అని లానెక్సెస్ మార్కెట్ సెగ్మెంట్హైజీన్ అండ్ కేర్ హెడ్ రాయ్ వాన్ వెల్ అన్నారు. ఆసుపత్రులు, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు, విమానాశ్రయాలు, ప్రజా రవాణా టెర్మినల్స్, క్లినిక్‌లు, షాపింగ్ మాల్స్, అనేక ఇతర బహిరంగ ప్రదేశాలలో గట్టి ఉపరితలాలను క్రిమి సంహారకం చేయడానికి రిలే ంఆన్ విర్కాన్ ఉపయోగించబడుతోంది. వ్యాధికారకం పై రిలే ం ఆన్ విర్కాన్ ప్రభావవంతంగాఉందని నిరూపించబడింది. ప్రమాద కర ప్రాంతాలలోనివారణకు మద్దతు ఇస్తుంది. ఇది గట్టి ఉపరితలాలపైవైరస్ పని చేయకుండా చేస్తుంది, దాని వ్యాప్తినినిరోధించడానికి సహాయపడుతుంది.



## కొడుకును చూసేందుకు వచ్చి తప్పి పోయిన తల్లి

సోమాజిగూడ/మేజర్ న్యూస్ : కొడుకును చూసేందుకు నగరం లో నీ తన కొడుకు ఇంటికి వచ్చిన వృద్దూరాలైన తల్లి కనిపించకుండా పోయిన సంఘటన పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. సంగారెడ్డి జిల్లా ,కప్పాడు జహిరా సంఘం కి చెందిన బ్యాగారి బుదియమ్మ ( 65 ) తన కొడుకు ను చూసేందుకు గాను గత నెల 26 వ తేదీన తన కొడుకు దౌలప్ప యెల్లారెడ్డి గూడ కు తీసుకొని వచ్చాడు. అప్పటి నుండి ఇంట్లోనే ఉంటుంధని ఈ నెల 1 వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు ఇంట్లో కుటుంభ సభ్యులు అందరు ఉన్న సమయం లో బయటకి వెళ్ళి తిరిగి రాలేదనీ , అమే ఆచూకీ కోసం ఎంత వెదికినా ఆచూకీ లభ్యం కాలేదనీ దీంతో కుమారుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు దర్యాప్తు అధికారి ఎస్.ఐ.వెంకట కిషన్ తెలిపారు. వృద్ధురాలి ఆచూకి తెలిసిన వాళ్ళు 8712571535 నంబర్ కి కానీ నేరుగా కానీ పోలీసులకు తెలియజేయాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**PASSPORT MISSING**

I, **Sachin Satvi,** S/o Bachhu Barku Satvi, R/o Plot No. 373, Flat No. 501, K. Santosh Kumar, Gayathri Nagar, Allapur, Borabanda, Kukatpally, Medchal Dist, 500018, TS. I have Misplaced my Passport on 28-08-2024 while Shopping at Gayathri Nagar, Allapur. **Passport No. R5551893,** Issued Dt:03-10-2017. If found please contact My above Address or Mobile No. 92463 61249

# ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా డివిజన్‌లో అభివృద్ధి పనులు



▶▶ సీసీ కెమెరాల ఏర్పాటుకు ఎంపీ నిధులు

▶▶ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా చంపాపేట్ డివిజన్ లో పనులు కొనసాగుతున్నాయని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి స్ఫూర్తితో డివిజన్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలతో పనులు పరుగులు పెడుతున్నాయని వాఖ్యానించారు. మంగళవారం ఉదయం చంపపేట్ డివిజన్ పరిధిలో కుమ్మరి బస్తీ నందు రూ.56 లక్షల రూపాయాలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను మరియు మారుతి నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంపపేట్ డివిజన్ పరిధిలో కుమ్మరి బస్తి నందు నిర్మించిన కమ్యూనిటీ హాల్ అందుబాటులోకి రావడంతో ఇక్కడి ప్రజలు ఖర్చులను తగ్గించుకునే విధంగా శుభాకార్యాలకు హాలు ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మరిన్ని సామాజిక భవనాలను నిర్మించే దిశగా అడుగులు వేస్తున్నట్లు పేర్కొన్నారు.మారుతి నగర్ కాలనీ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని సీసీ కెమెరాల ఏర్పాటు ను ఎంపీ నిధుల కేటాయించాలని కాలనీ వాసులు కోరారు. ఈ సందర్భంగా ఎంపీ సానుకూలంగా స్పందించి మహిళల, ప్రజల రక్షణకు దొంగతనాలు అరికట్టడానికి పట్టణాలలో, గ్రామాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు మరియు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాల ఉపయోగపడతాయి తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు సామ రంగా రెడ్డి ,బిజెపి ఎల్బీనగర్ అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్,బీజేపీ చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సిల్వర్ అనిల్ కుమార్, పాశం శ్రీశైలం, గాజుల శేఖర్, రాంపురం శ్రీనివాస్, శ్రీనివాస్ నాయుడు, సుమిత్ సింగ్, కళ్యాణ్, శ్రీధర్ గౌడ్, వేణు గౌడ్, బస్తీ వాసులు సుదర్శన్ గౌడ్, బాబు, ప్రవీణ్ రాజేందర్, మారుతి నగర్ కాలనీ అధ్యక్షులు రమేష్, శ్రీనివాస్ రెడ్డి, నవీన్, రఘునందన్ రెడ్డి, బలరాం రెడ్డి, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

# సంప్రదాయ వైద్యంలో ఔషధాల అభివృద్ధిపై జాతీయ సెమినార్ ప్రారంభం

## కార్యక్రమంలో పాల్గొన్న సుప్రసిద్ధ శాస్త్రవేత్తలు





హైదరాబాద్, మేజర్ న్యూస్: సాంప్రదాయ వైద్యంలో ఔషధాల అభివృద్ధి" పై సెప్టెంబర్ 3, 4 తేదీలలో నిర్వహించబడుతున్న రెండు రోజుల జాతీయ సెమినార్, గడ్డిఅన్నారం లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్ లో ప్రొఫెసర్ వైద్య రబీ నారాయణ్ ఆచార్య, డైరెక్టర్ జనరల్, సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ ఆయుర్వేద సైన్సెస్, న్యూఢిల్లీ, డాక్టర్ మధు దీక్షిత్, జెసి బోస్ నేషనల్ ఫెలో, డిస్టింగ్విష్డ్ సైంటిస్ట్ చైర్ (ఆయుష్ మంత్రిత్వ శాఖ) మార్గదర్శకత్వం లో ముఖ్య అతిథి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్, సిఎస్ఐఆర్-ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ, హైదరాబాద్ సమక్షంలో ప్రారంభించారు. సాంప్రదాయ వైద్య వ్యవస్థలలో కొత్త ఔషధాలను అభివృద్ధి చేయడంలో తాజా పురోగతి భవిష్యత్ ప్రణాళికను చర్చించడానికి ప్రముఖ పరిశోధకులు, ఆయుర్వేద వైద్యులు, శాస్త్రవేతలను ఒకే వేదికపైకి తీసుకురావడం ఈ సదస్సు యొక్క ప్రధాన లక్ష్యం. ఈ కార్యక్రమంలో ప్రముఖ శాస్త్రవేత్తలు వినూత్న పరిశోధన పద్ధతులు, సాంప్రదాయ ఆధునిక పద్ధతుల సమన్వయం,నియంత్రణ సవాళ్లు, పరిష్కారాల గురించి చర్చిస్తారు. డాక్టర్ చంద్రకాంత్ కటియార్, ఇమామి లిమిటెడ్, ఆర్ అండ్ డి హెల్త్కేర్ అడ్వైజర్, డాక్టర్ సుదీప్తా డే, మాజీ డిప్యూటీ డ్రగ్ కంట్రోలర్ (ఇండియా) ఇతర 11 మంది ప్రముఖ శాస్త్రవేత్తలు అతిథి వక్తలుగా, సాంప్రదాయ వైద్యంలో ఉపయోగించే ఔషధాలపై పరిశోధన చేస్తున్న దేశవ్యాప్తంగా ఉన్న ప్రసిద్ధ సీనియర్ శాస్త్రవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమము నిర్వహిస్తున్న సంస్థ తో పాటు, ఆయుష్ మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ ఆయుర్వేద సైన్సెస్ పరిధిలోని ఇతర సంస్థలకు చెందిన ఔషధ శాస్త్రానికి సంబందించిన నిపుణులు ,వృక్షశాస్త్రానికి సంబందించిన నిపుణులు, ఆయుర్వేదానికి సంబంధించిన సుమారు 50 మంది పరిశోధనా అధికారులు, 100 మందికి పైగా శాస్త్రవేత్తలు ఆన్‌లైన్ మాధ్యంలో పాల్గొంటున్నారు. ఈ రెండు రోజుల జాతీయ సదస్సుకు న్యూఢిల్లీలోని సిసిఆర్ఏఎస్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎన్. శ్రీకాంత్ శుభాకాంక్షలు తెలిపారు. డా. జీ పీ ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్-ఇన్-ఛార్జ్ తో పాటు హైదరాబాద్ లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్ అధికారులు, ఉద్యోగులందరూ ఈ సదస్సును విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలకు కృషి చేస్తా : మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇచ్చే విధంగా కృషి చేస్తానని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస రెడ్డి అన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యపై ఇప్పటికే పలు మార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందని, త్వరలో కొత్త పాలసీ రూపకల్పన ద్వారా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని చెప్పారు. గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ తో పాటు పలువురు ప్రతినిధులు మంగళవారం మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డిని కలిసి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య, తమ సొసైటీ విషయాలపై చర్చించారు. గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. తమ సొసైటీ 2008 లో ఏర్పడిందని, అప్పటి నుంచి మూడు దఫాలుగా జర్నలిస్టుల నుంచి సభ్యత్వం తీసుకోవడం జరిగిందని, ప్రస్తుతం సొసైటీలో 1300 మంది సభ్యులున్నారని అధ్యక్షుడు మామిడి సోమయ్య వివరించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వివిధ పత్రికలు,ఛానెళ్ళలో పని చేస్తున్న సీనియర్ జర్నలిస్టులు చాలా ఏళ్లుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ఇదిలా ఉండగా మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్న ఆలోచన ప్రభుత్వానికి ఉందని, అయతే ఏ విధంగా ఇవ్వాలన్న విషయంలో కసరత్తు చేయాల్సి ఉన్నందున దీనికి కొంత సమయం పడుతుందని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ ఉన్న 1300 మంది జర్నలిస్టుల అర్హత, సీనియారిటీ ప్రకారం లిస్టు సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు యర్రమిల్లి రామారావు, కరుణాకర్, అంజిరెడ్డి, నాగవాణి, టి. శాంతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన ప్రజా సమస్యలను త్వరగా పరిష్కారం చేస్తున్నాం-జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజా వాణి కార్యక్రమంలో ప్రజలను అందజేసిన ఆర్జీల సమస్యలను త్వరగా పరిష్కారం చేస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన 111 మంది దరఖాస్తు చేసుకున్నారని ఆయన తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని,సంబంధిత అధికారులు, ఆయన ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి 111 ఆర్జీలు రాగా, వాటిలో 89 గృహ నిర్మాణం,9 ఫించన్లు,భూ సమస్యలు 6,ఇతరములు 7 ఆర్జీలు వచ్చాయన్నారు. సంబంధిత శాఖల అధికారులు ఆర్జీలపై ప్రత్యేక దృష్టిని సారించి,త్వరగా సమస్యలను పరిష్కారించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కదిరివన్,వెంకటచారి,జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

## బాపూఘాట్ ప్రాంతంలో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసిన కార్వాన్ సర్కిల్-13 టౌన్ ప్లానింగ్ ఏ.సి.పి. విజయశ్రీ



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ, మేజర్ న్యూస్ః లంగర్‌హౌజ్ బాపూ ఘాట్ ప్రాంతంలోని 9-1-364/ ఎ/9గల అక్రమంగా గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణాన్ని చేపట్టిన ఇంటిని బల్దియా కార్వాన్ సర్కిల్ -13 టౌన్ ప్లానింగ్ ఏ.సి.పి. విజయశ్రీ కూల్చివేశారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ విజయశ్రీతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్ : కాప్రా సర్కిల్ కార్యాలయంలో మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అధ్యక్షతన అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎల్బీనగర్ జోనల్ కమీషనర్ హేమంత్ పాటీల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని నెలకోన్న సమస్యలను పరిష్కరించాలని కోరగా వెంటనే స్పందించిన జోనల్ కమీషనర్ త్వరలో సమస్యలను పరిష్కరించేందుకు తప్పకుండా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సర్కిల్ ఉపకమీషనర్ జగన్,ఎస్ఈ అశోక్ రెడ్డి,ఈఈ హరిలాల్,కార్పోరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్,దేవేందర్ రెడ్డి,మాజీ కార్పోరేటర్ కొత్త రామారావు,బిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వర్ రావు,బన్నాల ప్రవీణ్,కాసం మహిపాల్ రెడ్డి,మహేష్ గౌడ్,బద్రుద్దీన్ ,నవీన్ గౌడ్, ఇంద్రయ్య, బోదాసు నరేష్,గిల్బర్ట్,కోండల్ గౌడ్ తదితరులు పాల్గోన్నారు.

# ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

### జలమండలి ఈడి మయాంక్ మిట్టల్ అధికారులకు ఆదేశం



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): త్రాగునీరు డ్రైనేజీ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జలమండలి ఎక్సక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రోజున డివిజన్ 3 పరిధిలోని విజయ నగర్ కాలనీ సెక్షన్ ఆఫిస్ ను సందర్శించారు. సెక్షన్ ఆఫీస్ లో రికార్డులను పరిశీలించిన ఈడీ మాట్లాడుతూ.. అధికారుల దృష్టికి వచ్చిన సమస్యలను త్వరతగతిన పరిష్కరించాలని ఆదేశించారు. కలుషిత నీరు సరఫరా కాకుండా అన్ని చర్యలూ చేపట్టాలని, రోడ్లపై సీవరేజీ ఓవర్ ఫ్లో కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో జలమండలి చీఫ్ జనరల్ మేనేజర్ వినోద్ భార్గవ, జీఎమ్ సుబ్రహ్మణ్యం డీజీఎం, మేనేజర్లు పాల్గొన్నారు.

# దోమల నివారణ, వ్యాధుల నియంత్రణపై జిహెచ్ఎంసి ప్రత్యేక దృష్టి





హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):దోమల నివారణ, దోమలతో వ్యాప్తి చెందే వ్యాదుల నియంత్రణ కు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రణాళికాబద్ధమైన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు అడిషనల్ కమిషనర్ (హెల్త్) పంకజ పేర్కొన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా, జిహెచ్ఎంసి పరిధిలో 56 కాలనీలలో నీటి నిల్వ ప్రాంతాలను గుర్తించడం జరిగిందని తెలిపారు.

జి హెచ్ ఎం సి కమిషనర్ ఆదేశాల మేరకు మంగళ వారం కూకట్‌పల్లి జోన్ లో సఫ్దర్ నగర్ కాలనీ, రాజీవ్ నగర్ కాలనీ, ఐ.డి.ఎల్ చెరువులను చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్, చీఫ్ ఎంటమాలజిస్ట్ తో కలిసి తనిఖీ చేసారని ఆమె తెలిపారు. అందులో భాగంగా బస్తీ దవాఖానాలను తనిఖీ చేసి, జలుబు, వైరల్ జ్వరం, తదితరాలతో బాధపడుతున్న వారి వివరాలు డాక్టర్లను విచారించగా, జలుబు, వైరల్ జ్వరం, దగ్గు, శరీర నొప్పులతో బాధపడుతున్న సుమారు 90 మంది ఔట్ పేషెంట్లు గత మూడు రోజులుగా చికిత్స పొందుతున్నట్లు తెలిసిందని అన్నారు.

బస్తీ దవాఖానాలు, పిహెచ్‌సిలలో అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రస్తుత సీజనల్ వ్యాధులను అధిగమించుటకు ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రుల సేవలు వినియోగించుకోవాలని ఆమె కోరారు. నీరు నిలిచిన అన్ని ప్రాంతాల్లో యాంటీ లార్వా ఆపరేషన్ లు, ఫాగింగ్ ఆపరేషన్లు నిర్వహించాలని ఎంటమాలజీ సిబ్బందికి సూచించినట్లు తెలిపారు. వరద ముంపు ప్రాంతాల ప్రజలకు జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో సర్దార్ నగర్ నగర్ వాసులకు బోజనాలు జోనల్ కమిషనర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఐడిఎల్ చెరువు తనిఖీ చేసి ఎంటమాలజీ విభాగం ద్వారా ఆయిల్ బాల్స్, గంబూషియా చేపలు విడుదల చేసినట్లు తెలిపారు. సఫ్దర్ నగర్ కాలనీలో ఒక డెంగ్యూ కేసును గుర్తించామని, సంబంధిత ఇంట్లో, చుట్టుపక్కల ఇళ్లల్లో పైరత్రమ్ రసాయనాన్ని స్ప్రే చేసారని ఆమె పేర్కొన్నారు.

# మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణంను పరిరక్షిద్దాం : ఎమ్మెల్యే ఆరెక పూడి గాంధీ

### హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ అభినందనీయం ఎమ్మెల్యే ఆరెక పూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్, మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దమని శేరిలింగంపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. వినాయకచవితి పర్వదినం ను పురస్కరించుకుని హోఫ్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుల ప్రతిమలను వివేకానంద నగర్ లో ఎమ్మెల్యే కార్యలయంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాద్యత తీసుకోవాలని కోరారు. హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల ప్రతిమలు పంపిణీ చేయడం చాలా అభినందనీయం అని అన్నారు. గత 9 సంవత్సారాలుగా హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ చేపడుతూ పర్యావారణ విషయంలో తమదైన పాత్ర పోషించడం పట్ల ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ ని ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేకంగా అభినదించారు. మట్టి వినాయకులను పూజించి మన యొక్క పర్యావరణాన్ని కాపాడుకుందాం చెరువులను కలుషితం చేయకుండా వీలైనంత వరుకు మట్టి వినాయకులను మన యొక్క స్వగృహం ప్రాంగణంలో నే నిమర్జనం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము అని అన్నారు. అదేవిధంగా పర్యావరణ హితం మట్టి గణపతులను పూజించాలని ఈ విషయంలో మహిళలు ముందుండాలని సూచించారు. ప్రతి ఒక్కరికి అవగహన కలిపించాలని, మట్టి వినాయకులను పూజించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తెలియజేశారు. అదేవిధంగా భవిష్యత్ తరాల ను దృష్టిలో పెట్టుకొని సమాజ హితం పర్యావరణ పరిరక్షణలో భాగంగా పర్యావరణ హితం ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన వినాయక విగ్రహాల ద్వారా చెరువులు కలుషితం అవుతాయి అని ,పర్యావరణ సమతుల్య త దెబ్బ తింటుంది అని భావితరాలను దృష్టిలో పెట్టుకొని మట్టి వినాయక విగ్రహాలను ప్రతి ఒక్కరు తప్పకుండా పూజించి పర్యావరణంను పరిరక్షించాలని అన్నారు. అదేవిధంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని, మొక్కే శ్రీరామ రక్ష అని, మొక్కలు నాటడం మనందరి సామాజిక బాధ్యత అని, నాటిన మొక్కలను సంరక్షించడం మనందరి బాధ్యత అని తెలియజేశారు.

తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం 5 వేల మట్టి ప్రతిమలను పంపిణీ చేయనున్నట్లు ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో శర్మ ,మల్లయ్య, రాజు,స్వరూప, కమలమ్మ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడుకి మొదటి మట్టి గణపతి

- మట్టిగణపతి ప్రచారం పై అభినందనలు తెలిపిన మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : మట్టిగణపతులను ప్రతిష్టించడం చాలా మంచి పరిణామం అని భారత మాజీ ఉప రాష్ట్రపతి ఏం.వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. మంగళవారం శ్రీ వాసవి యువజన సేవ సంఘం ఆద్వర్యం లో మొదటి మట్టి గణపతిని వాసవి సంఘం ప్రతినిధులు అందజేయుట జరిగింది. ఈ సందర్భంగా గత 15 ఏళ్లగా మట్టి గణపతి ప్రచారం చేయడం, మట్టిగణపతులనే ప్రతిష్టించడం అభినందనీయమని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. ఉత్సవాలు సంప్రదాయబద్దంగా నిర్వహించడం చాలా అవసరం అన్నారు. యూసఫ్ గూడా డివిజన్ శ్రీకృష్ణ నగర్ లో గత 15ఏళ్లగా మట్టి గణపతిని ప్రతిష్టించి, మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేయడం జరుగుతుంది. కార్యక్రమం లో యువజన సంఘం ప్రతినిధులు పుట్టా రామకృష్ణ, అట్లూరి రామకృష్ణ, ఎ.సూర్య రావు, పుట్టా బుజ్జి, నవీన్ పాల్గొన్నారు.

# మట్టి గణపతులనే పూజిద్దాం

● రసాయన కాలుష్యాన్ని ఆరికడదాం ● పర్యావరణ పరిరక్షనకు పాటు పడదాం



● స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు సంజయ్‌కుమార్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతులనే పూజిద్దామని తద్వారా రసాయన కాలుష్యాన్ని అరికట్టాల్సిన అవసరం ఉందని స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ ఆకాంక్షించారు. ప్రస్తుతం పర్యావరణం పూర్తిగా కాలుష్యమయంగా తయారయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి ప్రధాన కారణం మానవ తప్పిదమేనని, రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరూ తగిన మూల్యం చెల్లించక త ప్పదన్నారు. ప్రస్తుతం వాతావరణంలో పెను మార్పులు చోటు చేసుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సమాజ హితం కోరుతు పర్యావరణ పరిరక్షణ కోసం గత ఐదు సంవత్సరాలుగా వివిధ స్వచ్ఛంద సంస్థలు, జిహెచ్ఎంసి సహకారంతో వనస్థలిపురం గణేష్ టెంపుల్ దగ్గర స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో మట్టి గణపతులను ఉచితంగా పంపిణి చేస్తున్నామని సంజయ్‌కుమార్ తెలిపారు. ఇప్పటి వరకు దాదాపు 5 వేల మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు. ప్రస్తుతం సమాజంలో ప్లాస్టిక్ వాడకం ఎక్కువైందని, రసాయినాలతో తయారు చేసిన ఆహార పదార్థాలు తీసుకోవడం, ఇలా ప్రతి విషయంలోను బాద్యతారహితంగా నిర్లక్ష్యం చేయడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. కాలుష్యం వల్ల ప్రకృతిలో కలిగే ఇబ్బందుల గురించి ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించి పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, లేని పక్షంలో మానవ మనుగడ ప్రశ్నార్థకంగా తయారవుతుందన్నారు. ఈ వినాయక చవితికి రసాయనాలతో తయారు చేసిన వినాయకుడు బదులుగా సహజ సిద్ధి మట్టితో తయారు చేసిన వినాయకుల ప్రతిమలను పూజించి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో, ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సంజయ్‌కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## బండచెరువు పరిసర కాలనీలలో కార్పొరేటర్ పర్యటన

### పేదల ఇళ్ళ జోలికి రావద్దు : కార్పొరేటర్



మౌలాలి, మేజర్ న్యూస్ : పేదల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. మంగళవారం ఆమె డివిజన్ పరిధి లోని బండచెరువు సమీపంలోని ఆర్టీసీకాలనీ, కృష్ణానగర్, శివానందనగర్ కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..ఈ చెరువు పరిసర కాలనీల లోని తమ ఇళ్ళను హైడ్రాధికారులు వచ్చి కూలుస్తారనే భయంతో స్ధానికులు బిక్కు బిక్కుమంటూ బతుకుతున్నారని తెలిపారు. నేను మీకు అండగా ఉంటానని ఆమె పేదలకు భరోసానిచ్చారు. పేదవాడి జోలికి వస్తే మాత్రం ఊరుకునేది లేదని కార్పొరేటర్ హెచ్చరించారు . హైడ్రాధికారులు... మీరు చెరువులను కాపాడుతున్నారా ? సెప్టిక్ ట్యాంకులను కాపాడుతున్నారా? అని కార్పొరేటర్, ప్రశ్నించారు. ప్రతి రోజు మూడు డివిజన్ ల పరిధులలోని వివిధ కాలనీల నుంచి మురికి నీరు ఈ బండ చెరువులో కలుస్తుందన్నారు. ఇది చెరువు ఎలా అవుతుంది...? సెప్టిక్ ట్యాంక్ అవుతుందని ఆమె విమర్శించారు. మీరు చెరువులను కాపాడదలుచుకుంటే చెరువులో వర్షపు నీరు, మంచినీరు ఉండాలి, కానీ గుర్రపుడెక్క పేరుకుపోయిందని తద్వారా స్ధానికులకు దుర్గంధం, దోమల బెడద పెరిగి పోయి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నార ని ఆమె ఆవేదన వెలిబుచ్చారు. గత 40 సంవత్సరాల క్రితమే 50, 80 గజాలలో ఇల్లు కట్టుకుని ఉంటున్న పేదవాళ్ల ఇండ్లను కూల్చితే తాము సహించేది లేదని స్పష్టం చేశారు. హైడ్రా అధికారులు, పేదల ఇళ్లు కూల్చుడానికి వస్తే మా శవాల మీదుగానే బుల్డోజర్లు వెళ్లాల్సి ఉంటుందని ఆమె తెలిపారు.

## చేనేతకారులను మరింత ప్రోత్సహించాలి : శైలజా రెడ్డి

### ఏ సత్యసాయిలో జాతీయ చేనేత పట్టు వస్త్ర ప్రదర్శన ఆరంభం !



సోమాజిగూడ/మేజర్ న్యూస్: శ్రీనగర్ కాలనీలోని శ్రీ సత్య సాయి నిగమాగమంలో ఏర్పాటైన జాతీయ చేనేత పట్టు వస్త్ర ప్రదర్శన మంగళవారం నాడు నగర సామాజికవేత్త (సోషలైట్) వై. శైలజారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ సంస్కృతి లో పట్టు , హ్యాండ్ లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని ఈ ఉత్పత్తులకు నేటికి వన్నె తగ్గలెదన్నారు. నేటి తరం యువతలో కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారన్నారు ప్రతి ఒక్కరూ చేనేత ను మరింత ఆదరించాలన్నారు.నిర్వాహకులు జయేష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ, ఈ నెల 11వ తేది వరకు కొనసాగుతున్న ప్రదర్శన లో దేశం లోని 14 రాష్ట్రాల నుండి చేనేత కారులు , చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటిరియల్ వంటి 75 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు.

# కొత్త డిప్యూటీ కమిషనర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన కార్పోరేటర్ రాగుల



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్‌గా కొత్తగా వచ్చిన సేవ ఇస్లావత్‌ను వనస్థలిపురం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో నెలకొన్న సమస్యలను డిసి దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో వెంకటరమణ కాలనీ నవీన్, యాదవరెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# భవన వ్యర్థాల తరలింపుకు రాంకీ సంస్థ అధిక ధరలు వసూలు చేస్తున్నారు

**- ఎమ్మెల్యే గాంధీకి పిర్యాదు చేసిన హైటెక్ ట్రాక్టర్స్ యూనియన్ ప్రతినిధులు - సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే గాంధీ హామీ**



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : భవన వ్యర్థాల తరలింపు చేసే ట్రాక్టర్స్ వాళ్ళను రాంకీ సంస్థ అధిక ధర నిర్ణయించి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని హైటెక్ ట్రాక్టర్స్ యూనియన్ సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే గాంధీకి పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా హైటెక్ ట్రాక్టర్స్ యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ రాంకీ సంస్థ వారు గతంలో భవనాల వ్యర్థాల తరలింపు కై ట్రాక్టర్ వాళ్లకు ఒక టన్నుకు రూ. 350 తీసుకొని డిపింగ్ చేయించుకొనేవారని , ఇప్పుడు టన్ను కు 418 రూపాయలుగా తీసుకుంటున్నారని తెలిపారు. దీంతో ట్రాక్టర్ లోడుకు 1200 రూపాయలు భారం పడుతుందని, చిన్న ట్రాక్టర్ల వారి బతుకులు ఆగం అవుతున్నాయని వాపోయారు. రాంకీ సంస్థ ప్రతినిధులతో మాట్లాడి పాత ధర 350 రూపాయలు తీసుకొని డంపింగ్ చేసుకునేలా చర్యలు తీసుకొని ఆదుకోవాలని ఎమ్మెల్యే గాంధీ కి హైటెక్ ట్రాక్టర్స్ యూనియన్ ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రాంకీ సంస్థ వారూ అధిక ధర వసూలు చేయడం తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం సరైన పద్ధతి కాదని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. భవన వ్యర్థాల తరలింపు చేసే ట్రాక్టర్స్ కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, సరైన న్యాయం జరిగేలా చూస్తానని, రాంకీ సంస్థ ప్రతినిధుల తో మాట్లాడి పాత ధరకే లోడింగ్ చేసుకునేలా చూస్తానని ఎమ్మెల్యే గాంధీ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ మరియు హైటెక్ ట్రాక్టర్స్ యూనియన్ ప్రతినిధులు రామకృష్ణ, చందు యాదవ్ ,బాబు మియా, గోపాల్, మారయ్య, శేఖర్, మరియు హఫీజ్పేట్ ట్రాక్టర్స్ యూనియన్ వేణు ,మన్యం, చందు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్ విజయా రెడ్డి



సోమాజిగూడ/మేజర్ న్యూస్ :ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఖైరతాబాద్ డివిజన్ బి.జె.ఆర్ నగర్ ఖైరతాబాద్‌లో 35 లక్షల రూపయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన నూతన జి.హెచ్.ఎం.సి కమ్యూనిటీ హాల్ స్లాబ్ పనులను టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి .విజయ రెడ్డి (కంటెస్టెడ్ ఎమ్మెల్యే మరియు కార్పొరేటర్ ఖైరతాబాద్ డివిజన్) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె అధికారులతో మాట్లాడుతూ పనులను నాణ్యత తో చేపట్టాలని , నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని ఆమె వారికి సూచించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎస్కే షరీఫ్ , జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్లు ముస్తఫా, సుధాకర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బస్తీ వాసులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా ప్రజా ప్రభుత్వం

**టీపీసీసీ నాయకులు బట్టు జగన్ యాదవ్**




హైదరాబాద్, మేజర్ న్యూస్: భారీ వర్షాలతో ప్రజలు అవస్థలు పడుతుంటే ప్రతిపక్ష నాయకులు వరదలొ కూడా బురద రాజకీయాలు చేస్తున్నారని టీపీసీసీ నాయ కులు బట్టు జగన్ యాదవ్ అన్నారు. గడిచిన 10 ఏండ్లలో ముఖ్యమంత్రిగా పని చేసిన కేసీఆర్ వరదలు వచ్చినప్పుడు సమీక్షలు గానీ, కొండగట్టు ప్రమాదంలో చనిపోయిన బాధితులను పరామర్శ గాని జరపని అసమర్థ పాలన బిఆర్ఎస్ ప్రభుత్వంది అని ధ్వజమెత్తారు. నేటి ముఖ్యమంత్రి అనుక్షణం సమీక్షించి స్వయంగా సోమవారం ఖమ్మం ,మంగళవారం మహబూబాద్ జిల్లాలో పర్యటన చేసి అన్ని శాఖల ఉన్నతాధికారుల తో సమీక్ష నిర్వహించి తక్షణ చర్యలు చేపట్టారు అన్నారు. భారీ వర్షాలు, వరదల కారణంగా మరణించిన కుటుంబాలకు రూ.5 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియాను అందిస్తున్నారు. చనిపోయిన పశువులకు,పాడి గేదెలు ఒక్కో దానికి 50 వేల రూపయల ఆర్థిక సాయాన్ని , మరణించిన మేకలు, గొర్రెలకు ఒక్కోదానికి రూ. 5 వేల సాయం చేయాలనీ ఆదేశించారు. వర్షాలు, వరదల కారణంగా పూర్తిగా దెబ్బతిన్న పంటలకు ఒక్కో ఎకరానికి రూ. 10 వేల చొప్పున పంట నష్ట పరిహారం అందించేందుకు తక్షణ ఏర్పాట్లు చేయలని ఆదేశించారు. రాష్ట్రంలోనే కాకుండా, జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూమ్లు 24 గంటలు పని చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని, మంత్రులు ,ఎంఎల్ఏలు అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, వెంటనే క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటులో ఉండి, వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తూ, అధికారులను సమన్వయం చేసుకుంటూ, బాధితులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధైర్యాన్ని ఇస్తున్నారు. బిఆర్ఎస్ నాయకులకు చేతైనతే సాయం చెయ్యలని పని చేసే కాంగ్రెస్ ప్రభుత్వం పైన విమర్శలు చేయడం మానుకొని ప్రజా క్షేత్రంలో ఉండలనీ కోరారు. కాంగ్రెస్ శ్రేణులు అధికారంలో ఉన్న ప్రతిపక్షం లో ఉన్న ఎప్పుడు ప్రజల పక్షమే,ఇంట్లో కూర్చొని రాళ్ళు వెయ్యడం కాదు బయటకు వచ్చి ప్రజలకు సేవ చెయ్యాలనీ బీజేపీ, బిఆర్ఎస్ శ్రేణులను కోరారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఏబీవీపీ డిమాండ్



కొంపల్లి మేజర్ న్యూస్ : విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు సత్వరమే ప్రభుత్వం పరిష్కరించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మేడ్చల్ జిల్లా చింతల్ శాఖ అధ్వర్యంలో మంగళవారం పత్రిక విలేకర్ల సమావేశం నిర్వహించాడం జరిగింది. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా కన్వీనర్ నగేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 నెలలు గడుస్తున్నా ఇప్పటికి విద్యారంగ సమస్యలపై ముఖ్యమంత్రులు దృష్టి పెట్టింది లేదన్నారు. రాష్ట్రంలో ఇంజనీరింగ్ ఇంకా డిగ్రీ పూర్తి అయిన విద్యార్థులకు ఇప్పటి వరకు స్కాలర్‌షిప్ రాక పై చదువులు చదవలేక ఉద్యోగాలకూ పోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గురుకులలో పరిస్థితి చూసుకుంటే ఈరోజు వరకు ఏ ఒక్క హాస్టల్ కూడా పక్కా భవనాలు లేవని, ఉన్న గురుకులుల కూడా చాలా హీనంగా ఉన్నాయని అన్నారు. తినడానికి నాణ్యమైన భోజనం లేక కల్తీ భోజనం తింటూ అస్వస్థకు గురవుతున్నారని తెలిపారు. విశ్వవిద్యాలయాలలో వీసీ లు లేకపోవడం చాలా సిగ్గుచెటు అని, గత ప్రభుత్వం పది సంవత్సరాలో విద్యారంగన్ని ఎలాగైతే భ్రష్టు పట్టించారో ఈ ప్రభుత్వం పది నెలలోనే భ్రష్టు పట్టించిందని మండిపడ్డారు. విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేని యడలో సెక్రటేరియట్ ను ముట్టడిస్తామని ని ఏబీవీపీ హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మృతుంజయ, చింతల్ నగర సంయుక్త కార్యదర్శి అర్విందే, సంతోష్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలతో ఇబ్బంది పడ్డ పేద కుటుంబానికి యువ నేత ఆసరా



సికింద్రాబాద్ మేజర్ న్యూస్ : తార్నాక లోని నాగార్జున నగర్ కాలనీ లో ని ఓ అపార్ట్మెంట్ లో ఆకుల విష్ణు వాచ్ మ్యాన్ గా పని చేసున్నాడు. చిన్న రేకుల ఇంట్లో ఆయన కుటుంబం నివసిస్తోంది. తాజా వర్షాలకు రేకుల ఇల్లు పాక్షికంగా ధ్వంసం కావడంతో తనను ఆదుకోవాలని విష్ణు బీ. ఆర్. ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ ఆర్ తో పాటు సికింద్రాబాద్ శాసనసభ్యులు పద్మారావు గౌడ్ కు సందేశం పంపారు. వెంటనే స్పందించిన బీ. ఆర్. ఎస్. సికింద్రాబాద్ నియోజకవర్గ యువ నేత తీగుళ్ళ రామేశ్వర గౌడ్ మంగళవారం విష్ణు నివాసాన్ని ఆకస్మికంగా సందర్శించారు. హటాత్తుగా వచ్చిన అనుకోని అతిధిని చూసి విష్ణు కుటుంబం ఆశ్చర్యపోయింది. విష్ణు కుటుంబాన్ని ఆదుకుంటామని, వారి బాగోగులను చూసుకుంటామని రామేశ్వర గౌడ్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. తన వంతు వ్యక్తిగత ఆర్థిక సహకారం కూడా అందించారు. రామేశ్వర గౌడ్ కు విష్ణు కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## డివిజన్‌లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కారం

**మియాపూర్ హెచ్ఎంటి స్వర్ణపురి కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్**



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ లో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి స్వర్ణపురి కాలనీలో ఆయన కాలనీ వాసులతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలోని సమస్యలను, చేపట్టాసిన అభివృద్ధి పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అడిగి తెలుసుకున్నారు. ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా హెచ్ఎంటి కాలనీలోని రోడ్లు డ్రైనేజీ లైన్లు దెబ్బతిన్నాయని వెంటనే రోడ్లు డ్రైనేజీ మరమ్మతు పనులను చేపట్టి కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకువస్తామని, ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ సహకారంతో మియాపూర్ డివిజన్ లో నెలకొన్న అన్ని సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తామని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంటి అసోషియన్ సభ్యులు దేవేందర్ రావు, దశరథ్ రావు, విధ్యానంద చారి ,సురేష్ , రమేష్ చంద్ర , నర్సింగ్ రావు, విరూపక్ష్యయ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగండ్ల సైబర్ ఎన్‌క్లేవ్‌లో సమస్యలను పరిష్కరించండి

**ఎమ్మెల్యే గాంధీకి వినతి పత్రం అందజేసిన కాలనీ వాసులు**



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల సైబర్ ఎన్‌క్లేవ్ కాలనీ సంఘం ప్రతినిధులు వివేకానంద నగర్ లోని గాంధీని ఆయన నివాసంలో కలిశారు. తమ కాలనీలో సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వసూలు మాట్లాడుతూ నల్లగండ్ల సైబర్ ఎన్‌క్లేవ్ కాలనీలో అంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్డును పూర్తి చేయాలనీ, మంచి నీటి వ్యవస్థను మెరుగుపర్చాలని, వీధి దీపాలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గాంధీని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వధ్యేయం అని అన్నారు. త్వరలోనే కాలనీలో పర్యటించి కాలనీలో నెలకొన్న సమస్యలను అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రిప్రగడ సత్యనారాయణ ,ప్రభాకర్ మరియు కాలనీ వాసులు రమేష్ బాబు, వెంకయ్య నాయుడు ,హర్షవర్ధన్, ప్రతాప్, జ్యోతి కుమార్, రాంబాబు,శరత్ రత్నాల కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



పి.జే.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పి.జె.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి పి విజయ రెడ్డి (కంటెస్టెడ్ ఎమ్మెల్యే మరియు కార్పొరేటర్ ఖైరతాబాద్ డివిజన్) ఆదేశాల మేరకు ఖైరతాబాద్ వెజిటేబుల్ మార్కెట్ లో గల నిశుల్క్ ప్రభాత్ హై స్కూల్ మరియు గవర్నమెంట్ ప్రాక్టీసింగ్ హై స్కూల్ (వాసవి సేవా కేంద్రం) లలో విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. పుస్తకాలను పంపిణీ చేసిన వారిలో రమేష్ , ప్రవీణ్ యాదవ్ , కిషోర్ కుమార్ , సచ్ దేవ్( నాని) , కరామత్ కార్యక్రమంలో నిశుల్క్ ప్రభాత్ హై స్కూల్ ప్రిన్సిపల్ కరుణాకర్ రెడ్డి , గవర్నమెంట్ ప్రాక్టీసింగ్ హై స్కూల్ ప్రిన్సిపల్ పవన్ లు పాల్గొన్నారు. సోమాజిగూడ/మేజర్ న్యూస్:

# ఘనంగా 'నందికంటి శ్రీధర్' జన్మదిన వేడుకలు



మౌలాలి,మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ మల్కాజిగిరి నియోజకవర్గం సీనియర్ నేత, రాష్ట్ర ఎంబీసీ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం నగరంలో అందుబాటులో లేని కారణంగా అనుచరులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఆయన నివాసంలో కలిసి పూలబొకే, శాలువాలతో ఘనంగా సన్మానించి, హార్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. అంతకు ముందు నాయకులు, పలు ప్రాంతాల్లో కేక్ కటింగ్ , పండ్లు పంపిణీ తదితర సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఉప్పరిగూడ వాత్సల్య సింధులోని నిరాశ్రిత బాలుర వసతి గృహంలో విద్యార్థుల ఆనందోత్సాహాల నడుమ బీఆర్ ఎస్ నాయకులు కేక్ కట్ చేసి,హ్యాపీ బర్త్ డే శ్రీధర్ అన్న అంటూ విషెస్ తెలిపి, తన పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కేక్ తినిపించి, వారికి భోజన వసతి కల్పించారు. ఈ సందర్భంగా నందికంటి శ్రీధర్ మాట్లాడుతూ... తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలపడంతో పాటుగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలిపారు. మీరందరూ నిరంతరం ప్రజలకు

**ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేయాలి : నందికంటి శ్రీధర్**



అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేయాలని ఆయన సూచించారు. బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ అకుంఠిత దీక్షతో పని చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను చిత్త శుద్ధితో అమలు చేయక పోవడంతో ఆ పార్టీ
పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు.ఈ సారి తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వచ్చే జీహెచ్ ఎంసీ ఎన్నికలలో గ్రేటర్ లో బీఆర్ఎస్ పార్టీ తన సత్తా చాటుతుందని, ఆ దిశగా పార్టీ శ్రేణులు క్రియాశీలకంగా పని చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మోనార్ భాగ్యానంద్ రావు, వాసగోని శ్రీనివాస్ గౌడ్, గుత్తి రాంచందర్, కేశెట్టి రాములు, ఎండీ అలీ, సూర్యప్రకాష్, వంశీ ముదిరాజ్, సిలుముల కిరణ్, ఎమ్మార్ శ్రీనివాస్ యాదవ్, వాసు, శ్యామ్, విట్టల్, వి.సతీష్, హబీబ్, ఉదయ బాబు, నాగరాజుగౌడ్, రుఖ్మతుల్లా, అన్నమ్మ, నవనీ త, లలిత, స్వరూప, లీనా, విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ అవకాశాల కోసం ఏ ఐ ప్రోగ్రామ్‌ల కోసం జెన్ జెడ్ నమోదులు



హైదరాబాద్ మేజర్ న్యూస్ : సింప్లిలేర్న్, డిజిటల్ నైపుణ్యాల కోసం ప్రపంచంలోని ప్రముఖ ఆన్‌లైన్ బూట్‌క్యాంప్, 18-27 సంవత్సరాల వయస్సు గల జెనరేషన్ జెడ్ వ్యక్తులకు సంబంధించి విలువైన అంతర్దృష్టులను అందించింది. ఈ అధ్యయనం టెక్ రంగంలో కొత్త ఉద్యోగ అవకాశాలను పొందడం పట్ల బలమైన నిబద్ధతతో చెప్పుకోదగ్గ అప్‌స్కిల్లింగ్ ధోరణిని వెల్లడించింది. 10,000 మందికి పైగా పార్టిసిపెంట్ల నుండి సేకరించిన సమాచారం యువ శ్రామిక శక్తి యొక్క అప్‌స్కిల్లింగ్ ధోరణి మరియు అభ్యాసాలపై ముఖ్యమైన వివరాలను వెల్లడించింది. ప్రపంచంలోని ఇతర దేశాలతో పోలిస్తే భారతదేశం అత్యధిక సంఖ్యలో జెన్ జెడ్ యువతను కలిగి ఉంది, 600 మిలియన్లకు పైగా ప్రజలు 28 ఏళ్లలోపు వారు ఉన్నారు. నైపుణ్యం పెంపొందించుకోవడం వల్ల 100 మిలియన్లకు పైగా యువ భారతీయులను వర్క్‌ఫోర్స్‌లోకి తీసుకురావచ్చని అంచనా వేయబడింది. ఇది జిడిపి ని పెంచుతుంది మరియు భారతదేశం %వి%4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థను చేరుకోవాలనే దాని లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడుతుంది, జెన్ జెడ్ ని ప్రస్తుత మరియు భవిష్యత్తు శ్రామికశక్తిగా పేర్కొంటుంది. 2030 నాటికి, గ్లోబల్ వర్క్‌ఫోర్స్‌లో 30 శాతం జెన్ జెడ్ లను కలిగి ఉంటారు.జాబ్ మార్కెట్, ముఖ్యంగా పెరుగుతున్న టెక్ పరిశ్రమలో మారుతున్న డిమాండ్‌లను తీర్చడానికి జెన్ జెడ్ వారి నైపుణ్యాలను చురుకుగా మెరుగుపరుచుకుంటుందని పరిశోధనలు చూపిస్తున్నాయి. ఈ చురుకైన విధానం డిజిటల్ పరివర్తన మరియు వివిధ రంగాలలో ఆవిష్కరణలపై దృష్టి సారించిన విస్తృత ఆర్థిక ధోరణులకు అనుగుణంగా ఉంటుంది.కీలక అంతర్దృష్టులు:లింగ విభజన: నైపుణ్యం ఉన్నవారిలో 70 శాతం మంది పురుషులు మరియు 30 శాతం స్త్రీలు విద్యా నేపథ్యం: నైపుణ్యం ఉన్నవారిలో సుమారు 66 శాతం మంది బ్యాచిలర్స్ డిగ్రీలు కలిగి ఉన్నారు, ఇది నైపుణ్యానికి ముందు అధికారిక విద్యలో బలమైన పునాదిని సూచిస్తుంది వివిధ రంగాల్లో ఉపాధి: దాదాపు 60 శాతం మంది అభ్యాసకులు ప్రస్తుతం ఐటి రంగంలో ఉపాధి పొందుతున్నారు మరియు 40 శాతం మంది వివిధ ఐటి యేతర పరిశ్రమలలో నిమగ్నమై ఉన్నారు.కెరీర్ అభివృద్ధిలో వ్యక్తిగత పెట్టుబడిని అధిక స్థాయిలో ప్రదర్శించారు. డేటాపై ఆలోచనలను పంచుకుంటూ, మిస్టర్. కశ్యప్ దలాల్, సహ వ్యవస్థాపకుడు మరియు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, సింప్లిలెర్న్ ఇలా అన్నారు, "నేటి వర్క్‌ఫోర్స్‌పై జనరేషన్ జెడ్ చూపే ప్రభావం వారి నైపుణ్యం, డిజిటల్ నైపుణ్యం మరియు కొత్త దృక్కోణాలపై నిరంతరం దృష్టిని ప్రతిబింబిస్తుంది. వారు సాంకేతికంగా అభివృద్ధి చెందిన వాతావరణంలో పెరిగారు మరియు డిజిటల్ స్థానికులుగా పరిగణించబడుతున్నందున, కొత్త సాధనాలు మరియు ఆపరేషన్ పద్ధతులను నేర్చుకోవడంలో వారికి పెద్దగా ఇబ్బంది ఉండదు. వారు నిర్ణీత పద్ధతుల భారం నుండి విముక్తి పొందారు, ఇది అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల సందర్భంలో మరియు ఓపెన్ మైండ్‌తో వ్యాపార సమస్యలను చేరుకోవడానికి వీలు కల్పిస్తుంది. మన జెన్ జెడ్ తరం పెద్ద సంఖ్యలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం, వారు కోరుకున్న కెరీర్‌ని నిర్మించుకోవడానికి చురుకైన చర్యలు తీసుకోవడం మరియు వారి కార్యాలయాలకు విలువను జోడించడం చాలా ఆనందంగా ఉంది అన్నారు .

# బాధితులకు ఎల్.ఓ.సి. పత్రాన్ని అందించిన బీఆర్ఎస్ నాయకుడు రామేశ్వర గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్‌లోని వారాసిగూడా ప్రాంతానికి చెందిన అంజూమ్ సదా అనే మహిళా తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో వెంటనే స్పందించిన సికింద్రాబాద్ ఎం.ఎల్.ఏ. పద్మారావు గౌడ్ ముఖ్యమంత్రి కార్యాలయాన్ని సంప్రదించి రూ.3 లక్షల ఎల్.ఓ.సి. పత్రాన్ని చికిత్సకై సమకూర్చారు. మంగళవారం సీతాఫలమండిలోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో ఈ.ఎల్.ఓ.సి. పత్రాన్ని రోగి కుటుంబసభ్యులకు బీఆర్ఎస్ యువ నేత తీగుళ్ళ రామేశ్వర్ గౌడ్, సమన్వయ కర్త రాజా సుందర్ లు అందించారు.

# మత్స్య భవన్‌లో మత్స్యకారులకోసం హెల్ప్ లైన్ నెం.8090199299 ఏర్పాటు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తెలంగాణ మత్స్యకారులకు తగిన సహాయం కోసం ప్రత్యేకంగా మత్స్య భవన్‌లో హెల్ప్ లైన్ నెం.8090199299 నెంబర్‌ను విడుదల చేయడం జరిగిందని రాష్ట్ర మత్స్య శాఖ కమీషనర్ డా. ప్రియాంక అలా,తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ఆధ్వర్యంలో మంగళవారం మత్స్య వన్‌లో ప్రత్యేకంగా హెల్ప్ లైన్ నెంబర్‌ను విడుదల చేయడం జరిందని వారు చెప్పారు. మత్స్యకారులకు నిరంతరం 24 గంటలు ఫోన్‌ద్వారా సేవలు అందించేందుకు ఈ హెల్ప్ లైన్ నెంబర్ అందుబాటులో ఉంటుందన్నారు. గత మూడు రోజులుగా ఏడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రాష్ట్రంలోని ప్రాజెక్టులు,చెరువులు,కుంటలు భారీగా నిండిపోయి ఉన్నాయని, కనుక చేపల వేటకు వెళ్ళె మత్స్యకారులు సహాయంకోసం ఈ హెల్ప్ లైన్ నెంబర్‌కు కాల్ చేయవచ్చని వారు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మట్టి గణపతులను పూజించాలి - అట్లూరి రామకృష్ణ



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్‌బీ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మట్టి గణప తులను ప్రతిష్టిం చాలని బీజేపీ రాష్ట్ర నాయకులు అట్లూరి రామకృష్ణ పేర్కొ న్నారు. మంగ ళవారం సాయింత్రం శ్రీ వాసవి యువజన సేవ సంఘం ఆద్వర్యం లో మట్టి గణపతిని వాసవి సంఘం ప్రతినిధులు అందజేసారు. వాసవి సంఘం ఆద్వర్యం లో యూసఫ్ గూడా డివిజన్ శ్రీకృష్ణ నగర్ లో గత 15ఏళ్లగా మట్టి గణపతిని ప్రతిష్టించి, మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేయడం చూస్తున్నానని, పలు మార్లు గణపతి దర్శించినట్టు అట్లూరి రామకృష్ణ పేర్కొన్నారు. కార్యక్రమం లో యువజన సంఘం ప్రతినిధులు పుట్టా రామకృష్ణ, ఎ.సూర్య రావు, పుట్టా బుజ్జి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

**కమిషనర్ ఆమ్రపాలికి కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి వినతి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః జిహెచ్ఎంసి కమీషనర్ అమ్రాపాలిని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో మార్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డివిజన్ అభివృద్ధి, సమస్యల పరిష్కారం పై కమీషనర్‌కు వివరించి సమస్యల పరిష్కారం కోసం డివిజన్‌కు నిధులు మంజూరు చేయించాలని కోరారు. నగర శివారు ప్రాంతం కావడం, పెరుగుతున్న కాలనీలకు అనుగుణంగా మౌళిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ విషయం కమీషనర్ సానుకూలంగా స్పందించారని కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి తెలిపారు.

# చెరువుల ఆక్రమణలకు అడ్డుకట్ట వేయండి

**హైడ్రా కమిషనర్‌కు మధు యాష్కి గౌడ్ ఫిర్యాదు**

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గంలోని చెరువుల ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లలో ఆక్రమణలు, కబ్జాలకు అడ్డుకట్ట వేయాలని టి. పిసిసి క్యాంపెయిన్ కమిటి చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధు యాష్కి గౌడ్ హైడ్రా కమీషనర్ రంగనాద్ ను కోరారు. ఈ మేరకు కమీషనర్‌కు చెరువుల ఆక్రమణలపై ఫిర్యాదు చేశారు. నియోజకవర్గంలోని పలు చెరువుల ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లలో క్రమంగా కొత్త నిర్మాణాలు పుట్టుకొస్తూ ఆక్రమణలు జరుగుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇటీవల కాలంలో యధేచ్చగా భారీ భవంతుల నిర్మాణాలు పుట్టుకొచ్చాయన్నారు. చెరువుల రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ నిర్మాణాలను కూడా తొలగించి మరీ ఆక్రమణలకు పాల్పడుతున్నారని వివరించారు. బైరామల్‌గూడ లోని చెరువు ఆరున్నర ఎకరాలకు గాను రెండు ఎకరాలు మిగిలిందని, ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ లో ఆక్రమణలు తొలగించాలని కోరారు. మన్సూరాబాద్ చిన్న చెరువు లో ఎఫ్‌టిఎల్ , బఫర్ జోన్‌లో భారీ భవంతులు నిర్మించారని తెలిపారు. ఫతుల్లాగూడ చెరువు పరిరక్షణ కోసం ఏర్పాటుచేసిన ఫెన్సింగ్ కూడా తొలగించి నిర్మాణాలు చేపట్టారన్నారు. సాహెబ్‌నగర్ లోకి కప్రాయి చెరువు సుమారు 40 ఎకరాలకు గాను 12 ఎకరాలు మిగలడం చెరువులను ఇలా చెరపట్టారన్నదానికి నిదర్శనమని యాష్కి వివరించారు. 2020 లో కురిసిన భారీ వర్షాలకు చెరువుల వాస్తవ ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ల పరిధి తేలిందన్నారు. కానీ ఆక్రమణలు మాత్రం ఆగడం లేదని, ఇకనైనా వాటిని నిలువరించాలన్నారు. మన్సూరాబాద్ పెద్ద చెరువు, బండ్లగూడ చెరువు, సరూర్‌నగర్ చెరువు, హయత్‌నగర్ కుమ్మరికుంట, బాతుల చెరువు, హతిగూడ చెరువు తదితర నియోజకవర్గంలోని చెరువుల ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలని, ఆక్రమణదారులపై కఠిన చర్యలు చేపట్టాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## కమర్ ఫిల్మ్ ఫ్యాక్టరీ 69వ శోభ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ టెలివిజన్ ప్రసారం

సోమాజిగూడ/మేజర్ న్యూస్:కమర్ ఫిల్మ్ ఫ్యాక్టరీతో అత్యంత ప్రతిష్టాత్మకమైన 69వ శోభ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సౌత్ 2024తో తెలుగు, తమిళం, కన్నడ మలయాళ సినిమాల యొక్క గొప్ప వేడుకను త్వరలో టెలివిజన్ స్క్రీన్‌లపైకి తీసుకు వస్తున్నట్టు ఆ ఫిల్మ్‌ఫేర్ ప్రతినిధి తెలిపారు. సెప్టెంబర్ 1న, ఆసియానెట్ మూవీస్‌లో సాయంత్రం 4:30-6:30 గంటల వరకు మలయాళ ప్రసారం జరిగిందన్నారు. తమిళ ప్రసారం సెప్టెంబర్ 7న విజయ్ సూపర్‌లో సాయంత్రం 4-6 గంటలకు ప్రసారం అవుతుందన్నారు. స్టార్ సువర్ణ ప్లస్‌లో సెప్టెంబర్ 8న మధ్యాహ్నం 3-5 గంటలకు కన్నడ ప్రసారం కాగా, సెప్టెంబర్ 8న సాయంత్రం 6-8 గంటలకు స్టార్ మా మూవీస్‌లో తెలుగు ప్రసారాలు ప్రసారం అవుతాయని చెప్పారు. ఈ వేడుక లో నటులు, చిత్రనిర్మాతలను మాత్రమే కాకుండా, నాలుగు చలనచిత్ర పరిశ్రమలలోని రచయితలు, సంగీత కారులు, సినిమాటోగ్రాఫర్లు సంపాదకుల అమూల్యమైన సహకారాన్ని కూడా గౌరవిస్తుందని తెలిపారు.కమర్ ఫిల్మ్ ఫ్యాక్టరీతో 69వ శోభ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సౌత్ 2024 ఎస్ డీ, హెచ్ డీ ఛానెల్‌లలో కూడా ప్రసారం చేస్తున్నట్టు చెప్పారు.

# అంబిర్ చెరువు గుర్రపు డెక్క తొలగింపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**- నియోజకవర్గంలోని అన్ని చెరువులను సుందరీకరణ చేస్తాం - గుర్రపు డెక్కు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : అంబీర్ చెరువు సుందరీకరణ పనులు నాణ్యత ప్రమాదం చేపట్టాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు ఆరేకపూడి గాంధీ అధికారులకు సూచించారు. హైదర్ నగర్ నగర్ డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ అంబిర్ చెరువు సుందరికరణ పనులలో భాగంగా చేపడుతున్న గుర్రపు డెక్క తొలగింపు పనులను కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి పనులను ఎమ్మెల్యే ఆరెక పూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాందీ మాట్లాడుతూ అంబిర్ చెరువు సుందరికరణ, సంరక్షణ,అభివృద్ధి పనులు తుది దశలో ఉన్నవి అని, అంబిర్ చెరువు సుందరికరణ, సంరక్షణ, అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుంది అని తెలియజేశారు. చెరువు చుట్టుపక్కల ప్రజల విజ్ఞప్తి మేరకు గుర్రపు డెక్క ద్వారా తొలగింపు కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. గుర్రపు డెక్క తొలగింపు పనులలో వేగం పెంచాలని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడలని అన్నారు. గుర్రపు డెక్క తొలగింపు ద్వారా దోమల బెడద తగ్గునని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అదేవిధంగా చెరువు సుందరికరణ లో భాగంగా చెరువు కట్ట పటిష్టం పరిచేలా పునరుద్ధరణ , మురుగు నీరు చెరువు లో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ నిర్మాణం అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం ,పునరుద్దరణ పనులు, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతామని పేర్కొన్నారు. చెరువు సంరక్షణ లో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సిగ్ (కంచె) నిర్మాణం చెరువు యొక్క అలుగు నిర్మాణము చెరువు సుందరికరణ పనులు చేపడుతున్నాం అని అన్నారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని అధికారులకు తెలియచేశారు. అదేవిధంగా చెరువులను సంరక్షణిచడమే ధ్యేయంగా పనిచేస్తున్నాం అని పేర్కొన్నారు.చెరువు ల వాకింగ్ ట్రాక్ నిర్మాణం గూర్చి అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. త్వరితగతిన వాకింగ్ ట్రాక్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు . చెరువు అపరిశుభ్రం వలన పేరుకుపోయిన గుర్రపు డెక్క వలన దోమల పెరగడం వలన స్థానికులకు ఏర్పడుతున్న ఇబ్బందులను ,అనారోగ్యాలకు గురవడం స్థానికులు పలుమార్లు ఎమ్మెల్యే కి పిర్యాదు చేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే గ స్థానికులు పడుతున్న ఇబ్బందులను తొలగించడానికి చెరువును దత్తత తీసుకొని సొంత నిధులతో చెరువును శుభ్రపరిచి సుందరీకరణ చేసిన సంగతి విదితమే. చెరువులను సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ,చెరువులు కలుషితం కాకుండా కబ్జాలకు గురికాకుండా చెరువులను పూర్తి స్థాయి లోసంరక్షిస్తామని తెలిపారు. చెరువు చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేసి వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేసి ,ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని చెప్పారు. అలాగే నియోజకవర్గం లోని అన్ని చెరువులను పూర్తి స్థాయిలో సుందరీకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, మహిళ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారులు ప్రతి నెల పది పాఠశాలలను సందర్శించాలి : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃప్రత్యేక అధికారులు ప్రతి నెల పది పాఠశాలలను సందర్శించి రిజిస్టర్లను పరిశీలించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో డి.ఈ.ఓ.ప్రత్యేక అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని,ప్రత్యేక అధికారులు,పాఠశాలలను సందర్శించిన వివరాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుఊత పాఠశాలను సందర్శించి నివేదికలు సమర్పించుటకు నియమించబడిన ప్రత్యేక అధికారులు,ప్రతి వారం రెండు,నెలలో పది పాఠశాలలను సందర్శించినప్పుడు తప్పని సరిగ్గా పాఠశాలల్లోని అకాడమిక్ గైడెన్స్ రిజిస్టర్‌పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. రిజిస్టర్ ఆప్డేట్,ఏమ్ ఎన్.ఓ.లు,కాంప్లెక్స్ హెచ్.ఎం.లు అందులో సంతకం చేసినారా లేదా అని పరిశీలించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల నాణ్యతను పరిశీలించాలని,ఎఫ్.ఎల్.ఎన్. చూడాలన్నారు. ప్రతి పాఠశాలలోని విద్యార్థులు ఆనర్గళంగా చదవగలుగుతున్నారా లేదా అని పరిశీలించాలని,పాఠశాలల్లో టీచర్ల కొరత ఉందా అని చూడాలన్నారు. ఇంకా మిగిలి ఉన్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను త్వరగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కదిరివన్ పి,ఈ. వెంకటాచారి,లా ఆఫీసర్ వీరబ్రహ్మచారి,జిల్లా అధికారులు పెరిక యాదయ్య,జి. ఆశన్న,ఆర్. కోటాజీ,ఆర్. రోహిణి,పవన్‌కుమార్, సి.పి.ఓ.డా. సురేందర్,రమేష్,ఏ.ఓ. సదానందం తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సౌజన్యకు అభినందనల వెల్లువ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నూతన కమీషనర్ గా బాధ్యతలు స్వీకరించిన డి.సౌజన్యను పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు పార్టీ శ్రేణులు కలిసి అభినందనలు తెలియజేస్తున్నారు. మంగళవారం మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి నూతన కమీషనర్ గా బాధ్యతలు స్వీకరించిన డి.సౌజన్యను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా మేయర్ సౌజన్యని శాలువాతో సత్కరించి, మొక్కను అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చిట్ల దివాకర్, రాజేశ్వరీ చౌదరీ, కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేశ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, ఆవుల జగన్ యాదవ్, తలారి సాయి ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

### నూతన కమిషనర్ సౌజన్యను కలిసిన డిప్యూటీ మేయర్

నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నూతన మునిసిపల్ కమీషనర్ డి.సౌజన్యని మంగళవారం నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా పులమొక్కను అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బాలాజీ నాయక్, సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్, సుబ్బారావు నాయకులు స్టాలిన్ రెడ్డి, మెహబూబ్ తదితరులు పాల్గొన్నారు.



## వరద బాధితులకు పెన్షనర్ల జెఎసి ఒకరోజు మూల వేతనం వితరణ



హైదరాబాద్, మేజర్‌న్యూస్: మంగళవారం సాయంత్రం పెన్షన ర్స్ జెఏసి కోర్ కమిటీ సమావేశం చైర్మన్ కె. లక్ష్మయ్య అధ్యక్షతన జరిగింది. ఇటీవల తెలంగాణలో సంభవించిన వానలు, వరదల వల్ల వివిధ జిల్లాలలో జరిగిన ప్రాణ నష్టం, పంటలు, పశువులు నష్టపోయిన వారి సహాయార్థం రాష్ట్రంలోని పెన్షనర్లు ఒక రోజు మూల వేతనం (బేసిక్ పెన్షన్) విరాళంగా ఇచ్చేందుకు ఏకగ్రీవంగా నిర్ణయించారు. రాష్ట్రంలోని రెండు లక్షల ఎనభైఆరు వేల మంది పెన్షనర్ల ఒక రోజు మూల వేతనం సుమారు 33 కోట్ల వరకు ఉంటుందని, ఈ నిర్ణయాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి అందజేస్తూ "సెప్టెంబర్ 2024" నెల పెన్షన్ నుండి మినహాయించుకోవాల్సిందిగా కోరినట్లు చైర్మన్ లక్ష్మయ్య, సెక్రెటరీ జనరల్ శుభాకర్‌రావులు తెలిపారు. ఈసమావేశంలో కో చైర్మన్ కృష్ణమూర్తి, భరత్‌రెడ్డి, సూర్యనారాయణ, వైస్ చైర్మన్ జ్ఞానేశ్వర్, తులసి సత్యనారాయణ, నరసింహారెడ్డి, మానయ్య, వీరస్వామి, వెంకట్‌రెడ్డి, ప్రసాదరావు, కృష్ణప్రసాద్ తదితర సభ్యులు పాల్గొని నిర్ణయాన్ని సమర్థించారు.

### సంత్ సేవాలాల్ చూపిన ఆశయాలు ఆదర్శనీయం : మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : సంత్ సేవాలాల్ మహరాజ్ చూపిన ఆశయాలు ఆదర్శనీయమని, ప్రతి ఒక్కరు తమ నిత్య జీవితంలో ఆచరించదగిన అంశాలని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం 20వ డివిజన్ కార్పొరేటర్ బాలాజీ నాయక్, బంజార సేవ సంఘం సభ్యులు మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ కమ్యూనిటీ హాల్, గుడి నిర్మాణ పనులకు సహాయ సహకారాలు అందించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ స్పందిస్తూ తప్పకుండా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ కమ్యూనిటీ హాల్, గుడి నిర్మాణ పనులకు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా పాటల పెద్దన్న, ప్రజా యుద్ధ నౌక ప్రజా గాయకుడు గద్దరన్న అవార్డును గిద్దె రాం నర్సయ్య ఆద్వర్యంలో బంజార భక్తి పాటల మాంత్రికుడు డా.ఎస్ పి నాయక్ కి అందిన నేపథ్యంలో మేయర్ దంపతులను మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు పొందారు.

## త్వరలో సమస్యలను పరిష్కరించేందుకు తప్పకుండా కృషిచేస్తా :ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా,మేజర్ న్యూస్ : కాప్రా సర్కిల్ కార్యాలయంలో మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అధ్యక్షతన అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎల్బీనగర్ జోనల్ కమీషనర్ హేమంత్ పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని నెలకోన్న సమస్యలను పరిష్కరించాలని కోరగా వెంటనే స్పందించిన జోనల్ కమీషనర్ త్వరలో సమస్యలను పరిష్కరించేందుకు తప్పకుండా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సర్కిల్ ఉపకమీషనర్ జగన్,ఎస్ఈ అశోక్ రెడ్డి,ఈఈ హరిలాల్,కార్పోరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్,దేవేందర్ రెడ్డి,మాజీ కార్పోరేటర్ కొత్త రామారావు,బిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వర్ రావు,బన్నాల ప్రవీణ్,కాసం మహిపాల్ రెడ్డి,మహేష్ గౌడ్,బద్రుద్దీన్ ,నవీన్ గౌడ్,ఇంద్రయ్య,బోదాసు నరేష్,గిల్బర్ట్,కోండల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మల్కాజిగిరి జోన్ ఇన్‌చార్జ్ కావలెను
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌చార్జ్ : నాగభూషణం, హెచ్‌ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో జెపాడ్ హెూటల్ ప్రారంభం




హైదరాబాద్ మేజర్ న్యూస్ : విమాన ప్రయాణికులకు అధునిక వసతి అందించడమే లక్ష్యంగా జెపాడ్ హెూటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్‌లోని జీఎంఆర్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో కొత్త పాడ్ హెూటల్‌ను ప్రారంభించింది. పాడ్ హెూటల్ సిటీకి సమీపంలో ఉంది. కార్ పార్క్ స్థాయిలో చెక్ ఇన్ సౌకర్యం కలదు. ప్రయాణికులకు ఉత్తమ ప్రయాణ అనుభవాన్ని అందించాలన్న రాజీవ్‌గాంధీ ఇంటర్నేనల్ ఎయిర్‌పోర్ట్ నిరంతర ప్రయత్నాలలో భాగంగా ఈ పాడ్ హెూటల్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసింది. సౌలభ్యం, సౌకర్యం: ఇది ప్రయాణికులు విశ్రాంతి తీసుకోవడానికి, పని చేయడానికి, మీ టైం 'ని ఆస్వాదించడానికి ప్రైవేట్ స్థలాన్ని అందిస్తుంది. ఇది ప్రయాణంలో ఉత్తమ అనుభవాన్ని ఇస్తుంది. ధర : అధిక నాణ్యత గల వసతి సరసమైన ధరలో లభిస్తుంది. ఇది బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్, ట్రావెలర్స్ కు అందుబాటులో ఉంటుంది. ఇది సంప్రదాయ విమానాశ్రయ లాంజ్‌లు, హెూటళ్లతో పోల్చితే తక్కువ ఖర్చుతో కూడిన ప్రత్యామ్నాయంగా చెప్పవచ్చు.- సమర్ధవంతమైన ఉపయోగం: జెపాడ్ కాంపాక్ట్ డిజైన్ విమానాశ్రయ స్థలం సరైన వినియోగాన్ని అనుమతిస్తుంది. ప్రయాణీకులకు సౌకర్యవంతంగా వసతి కల్పించడానికి ఆచరణాత్మక పరిష్కారాన్ని అందిస్తుంది. బుకింగ్‌లు అక్కడికక్కడే లేదా జెపాడ్ వెబ్‌సైట్ ద్వారా లేదా ౦91 906-342-7737కి కాల్ చేయడం ద్వారా చేయవచ్చు. పాడ్ డైనమిక్ టారిఫ్‌లతో వివిధ ప్యాకేజీలను అందిస్తుంది. ఇది ప్రయాణికుల అందరికి అందుబాటులో ఉంటుంది. ఈ సందర్భంగా జెపాడ్ హెూటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు జాగృత్ థక్కర్, జెపాడ్ హెూటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ హిరేన్ గాంధీ, జీహెచ్ఐఏఎల్ సీఈవో ప్రదీప్ పనికర్ లు మాట్లాడుతూ హైదరాబాద్‌లో రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ తో భాగస్వామిగా ఉండటం సంతోషంగా ఉందన్నారు. డిజైన్, కార్యాచరణలో జెపాడ్ ప్రపంచ ప్రమాణాలు భారతదేశంలోని ఇతర విమానాశ్రయాలలో సమర్థవంతమైన వసతి పరిష్కారాలను అందించడానికి మాకు స్థానం కల్పిస్తాయని చెప్పారు. విమానాశ్రయ ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఇది రూపొందించబడిందని తెలిపారు. మొదటగా 2017లో భారతదేశంలోని మొట్టమొదటి పాడ్ హెూటల్ అయిన అర్బన్‌పాడ్‌ని ప్రారంభించామని చెప్పారు. ఇది పునఃరూపకల్పన చేయబడిందన్నారు. మళ్ళీ ప్రారంభించబడిందన్నారు. రైల్వే ప్రయాణికులకు సేవలందించేందుకు 2021లో ముంబై సెంట్రల్ స్టేషన్‌లో రెండు లాంచ్‌లు భారతదేశంలో పాడ్-శైలి వసతి గృహాల ఆమోదయోగ్యతను అంచనా వేయడానికి మాకు అనుమతి ఇచ్చాయన్నారు. కాలక్రమేణా మా ఆఫర్‌లను విజయవంతంగా విస్తరించామని చెప్పారు. రైల్వే, విమానాశ్రయ ప్రయాణికులకు వినూత్నమైన బస అవసరాలు తీరుస్తున్నామని తెలిపారు. విమాన ప్రయాణానికి ఆదరణ పెరుగుతుందన్నారు. ప్రయాణీకుల సంఖ్య పెరుగుతుండడంతో వారు సౌకర్యాలను ఎక్కువగా కోరుకుంటున్నారని తెలిపారు. తీవ్రమైన షెడ్యూల్‌లతో ఉన్న ప్రయాణికులు రిలాక్స్ కోరుకుంటున్నారని తెలిపారు. ఇక్కడ ప్రైవసీతో విశ్రాంతి తీసుకోవచ్చన్నారు. ఈ సౌకర్యం విమానాశ్రయం గుండా ప్రయాణించేటప్పుడు విశ్రాంతి తీసుకోవడానికి సరైన స్థలాన్ని అందిస్తుందన్నారు. హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌లోని ఈ సదుపాయం ప్రయాణీకులకు ఒక స్థలాన్ని అందిస్తుందని తెలిపారు.

# ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా క్రెడిట్ తమ 1000 వ శాఖ ప్రారంభం

## ముఖ్య ఘట్టానికి స్మారకంగా స్పెషల్ కవర్ మరియు మై స్టాంప్ విడుదల

హైదరాబాద్, మేజర్ న్యూస్ : భారతదేశపు బ్యాంకేతర ఆర్థిక రంగం (ఎన్‌బిఎఫ్‌సి)లో ప్రముఖ సంస్థ అయిన ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కం. లి., వాషి, నవీ ముంబైలో తమ 1000 వ శాఖను ప్రారంభిస్తున్నట్లు సగర్వంగా తెలిపింది. ల్యాండ్ మార్క్ వంటి ఈ సంఘటనవలన దేశంలో తమ ప్రాభవాన్ని విస్తరించడం, వ్యాప్తి తక్కువగా ఉన్న మార్కెట్లకు కూడా ఆర్థిక సేవలను అందించాలన్న దృఢ నిశ్చయాన్ని బలంగా ప్రదర్శించినట్లు అయింది. ఈ ముఖ్య సందర్భానికి గుర్తుగా ఒక ప్రత్యేక కవర్ ని, మై స్టాంప్ ని విడుదల చేయడానికి ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా క్రెడిట్ ఇండియా పోస్ట్ తో చేతులు కలిపింది. ఈ అధికారిక విడుదల ఉత్సవ సభను, ముంబై లోని జపాన్ కాన్సలేట్ జనరల్ నుండి కాన్సల్ జనరల్ శ్రీ యాగి కోజి, మహారాష్ట్ర సర్కిల్ తపాలా సేవల (హెచ్‌క్యూ) నిర్దేశకులు శ్రీ అభిజిత్ బన్సోడేలతో బాటు, ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా క్రెడిట్ సిఇఓ మరియు ఎమ్ డి శ్రీ శాంతను మిత్రా అలంకరించారు. 1000 వ శాఖను ప్రారంభించడం, అతి పెద్దదైన, వైవిధ్య భరితమైన భారతీయ మార్కెట్లో లోతుగా విస్తరించడం పట్ల ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా క్రెడిట్ యొక్క వ్యూహాత్మక దృష్టి కోణానికి చిహ్నంగా నిలిచింది. 2007 లో ప్రారంభమైనప్పటి నుండి, అభివృద్ధి పథంలో ఏకరీతిన ముందడుగు వేస్తున్న ఈ కంపెనీ, ప్రస్తుతం 670 పట్టణాలలోనూ, 70,000 గ్రామాల్లోనూ 23,000 మంది ఉద్యోగుల కార్మికశక్తి తోడ్పాటుతో పని చేస్తోంది.

గడచిన రెండేళ్లలో, ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా క్రెడిట్ దాదాపు 300 శాఖలను ప్రారంభించింది. వీటిలో గణనీయంగా 95% శాఖలు రెండో శ్రేణి పట్టణాలు, అర్థ-గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు అయ్యాయి. ఇలా వ్యాపించడం, భారతదేశపు వైవిధ్య భరితమైన ప్రజానీకానికి క్రెడిట్ ప్రాప్తిని అందుబాటులోకి తేవాలని, వారు ఆర్థికంగా స్వతంత్రులయ్యేలా సశక్తీకరించాలన్న లక్ష్యం పెట్టుకున్న ఈ కంపెనీ ఉద్యమానికి అనుగుణంగా సాగింది.




అతి ముఖ్యమైన ఈ సందర్భంలో వివేచిస్తూ, ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా క్రెడిట్ యొక్క సిఇఓ మరియు ఎమ్ డి శ్రీ శాంతను మిత్రా, "ఈ 1000వ శాఖను ప్రారంభించడం, భారతదేశపు ప్రజానీకానికి క్రెడిట్ ప్రాప్తిలను అందజేసి, వారిని ఆర్థికంగా స్వతంత్రులను చేయాలన్న మా కంపెనీ యొక్క దృఢమైన నిబద్ధతను ప్రదర్శించే ఒక ముఖ్యమైన మైలురాయివంటిది. ఈ కార్య సిద్ధిని ఉత్సవంగా జరుపుకుంటూ, తపాలా విభాగంతో కలిసి మై స్టాంప్ గల ఒక ప్రత్యేక కవర్ ను సగర్వంగా విడుదల చేస్తున్నాం. ఇది మా కంపెనీ ఇంతవరకు సాధించిన అభివృద్ధికి గల ప్రాముఖ్యతకు, భారతీయ ఆర్థిక సేవల రంగానికి మేము అందించిన తోడ్పాటుకు చిహ్నంగా నిలుస్తుంది. అందరికీ ఆర్థిక సేవలను అందించాలని, సఫలమైన ఎదుగుదలను సాధించాలన్న మా ఉద్యమాన్ని కొనసాగిస్తూ, మా కస్టమర్ల మారుతున్న అవసరాలకు అనుగుణంగా నడచుకుంటూ, మా పయనం నిరంతర పరిణామ క్రమబద్ధంగా సాగుతోంది" అన్నారు. ఈ ముఖ్య ఘట్టం కంపెనీ యొక్క అభివృద్ధి వ్యూహం సాధించిన విజయాన్నే కాక, భారత దేశపు ఆర్థిక సేవల రంగంలో ప్రముఖ సహాయకారిగా దాని పాత్రనూ ప్రదర్శిస్తుంది. ప్రతి భారతీయుడికి ఆర్థిక భాగస్వామిగా నిలవాలన్న ఆశయంతో ముందుకు సాగుతున్న ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా క్రెడిట్, భవిష్యత్తులో సాధించబోతున్న సాఫల్యాలకు 1000వ శాఖ ప్రారంభంతో రంగం సిద్ధం అవుతుంది.

# పేకాటాడుతూ పట్టుడిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు

★ శైలేష్ యాదవ్‌కు చెందిన ఫాంహౌస్‌పై దాడి చేసిన పోలీసులు

★పేకాటాడుతూ పట్టుబడిన 4గురు ★తప్పించుకుని పారిపోయిన మరికొంతమంది?

జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని ఓరియల్ ఎస్టేట్ వ్యాపారికి చెందిన అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా అయిన ఫాం హౌస్‌లో గుట్టుచప్పుడు కాకుండా పేకాటాడుతున్న 4గురిని జవహర్‌నగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్‌హెచ్‌ఓ గాజుల నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం...జవహర్‌నగర్‌లోని మల్కారం చెరువు సమీపంలోని బడా రియల్ ఎస్టేట్ వ్యాపారి శైలేష్ యాదవ్‌కు చెందిన ఫాంహౌస్‌లో కొన్ని రోజులుగా పేకాటాడుతున్నారని పోలీసులకు సమాచారం అందింది. సోమవారం రాత్రి ఎస్సై నర్సిరెడ్డి ఆధ్వర్యంలో సిబ్బందితో ఆఫాంహౌస్‌పై దాడి చేయగా ఎక్బాల్, వి.శ్రీనివాస్, చిట్టిబాబు, వి రామకృష్ణలు పేకాటాడుతూ పట్టుబడ్డారు. వీరి వద్ద నుంచి రూ. 1,16,480 రూపాయలు, 6 ప్లేయింగ్ కార్డ్స్ బాక్స్, 4 మొబైల్స్‌లను స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

# బాచుపల్లిలో పర్యటించిన కోలన్ గోపాల్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షం నేపథ్యంలో సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, ప్రజాప్రతినిధులతో కలిసి నిజాంపేట్ బాచుపల్లి రోడ్ లో ఎస్ ఆర్ జూనియర్ కాలేజ్ బాయ్స్ రెసిడెన్షియల్ క్యాంపస్ లో వరద నీరు చేరడంతో అక్కడి పరిస్థితులు పర్యవేక్షించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడుతూ విద్యార్థులను సురక్షిత ప్రాంతానికి అధికారుల సమన్వయంతో చేరవేసే చర్యలను చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చిట్ల దివాకర్, గాజుల సుజాత, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, వెంగయ్య చౌదరీ, రవికాంత్, రాజమోహన్ రెడ్డి, ఎన్ఎంసి అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతిని ఆరాధించడం మన సంస్కృతిలో భాగం : మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : వినాయక చవిత ఉత్సవాలకు దేశం యావత్తు సిద్ధమవుతోందని, పండగలు, సంప్రదాయాల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతను కూడా తీసుకోవాల్సిన తరుణమిదని, ప్రకృతిలో మమేకమవుతూ నేల-నీరు, చెట్టు - పుట్ట తదితర ప్రకృతి శక్తులన్నింటినీ ఆరాధించడం మన సంస్కృతిలో భాగంగా కొనసాగుతోందని, ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ఆరాధించి పర్యావరణాన్ని కాపాడాలని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి సూచించారు. మంగళవారం 12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ 2 మహావీర్ యూత్ అసోసియేషన్ సభ్యులు, శివాజీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, ఇందిరమ్మ కాలనీ ఫేస్ 3 వరసిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులు, అదే విధంగా సీనియర్ నాయకులు సుబ్బారావుతో 1వ డివిజన్ హరిత వనం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, కె ఆర్ సి ఆర్ అసోసియేషన్ సభ్యులు మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి వారి ఆధ్వర్యంలో నిర్వహించే వినాయక చవితి ఉత్సవ వేడుకలకు ముఖ్య అతిధులుగా హాజరు కాగలరని ఆహ్వానించడం జరిగింది.

# పత్తికుంట చెరువును కాపాడాలి : బిజెపి నేత ఆకుల సతీష్





నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఆక్రమణల నుంచి పత్తికుంట చెరువును కాపాడాలని బిజెపి నేత ఆకుల సతీష్ అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి కుంట బాచుపల్లిలో 10 ఎకరాల్లో విస్తరించిన చెరువులో నాలుగెకరాలు ఆక్రమణ, దానిలో ఎస్సార్ కాలేజ్ శ్రీరామ్ స్కూల్ బిల్డింగులు, సప్తపది ఫంక్షన్ హాల్ ఎఫ్ టి ఎల్ లోనే నిర్మించడంపై 2021 లోనే పలువురు అందించిన ఫిర్యాదులు మేరకు అప్పటి రెవెన్యూ అధికారులు సీజ్ చేసి, నోటీసులు ఇవ్వడం చేయడం జరిగిందన్నారు. కానీ స్థానిక ప్రజాప్రతినిధుల వల్ల మున్సిపల్ రెవెన్యూ అధికారుల సహకారంతో మళ్లీ సీల్ తొలగించి వాడుకుంటున్నారని తెలిపారు. మళ్లీ నిజాంపేట్ మున్సిపల్ అధికారులు మంగళవారం భవనాల్లోకి వర్షపు నీరు వస్తుందని బిల్డింగులు సీజ్ చేయడం జరిగిందని ఇప్పటికైనా ప్రభుత్వం, హైడ్రా రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు పత్తికొండ చెరువు ఎఫ్ టి ఎల్ లో అక్రమ నిర్మాణాలు తొలగించి చెరువును కాపాడాలని డిమాండ్ చేశారు.

# భారత్ ఎఫ్ పిఒ ఫైండర్ జాతీయ ప్లాట్‌ఫామ్ ను ప్రారంభించిన సమున్నతి

★ భారతదేశ మొట్టమొదటి ఆన్‌లైన్ ఎఫ్‌పిఒ ఎన్సైక్లోపీడియా



హైదరాబాద్, మేజర్‌న్యూస్: నేషనల్ అసోసియేషన్ ఫర్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ తో కలసి దేశంలోనే మొట్టమొదటి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అయిన భారత్ ఎఫ్‌పిఒ ఫైండర్‌ను ప్రారంభించినట్లు భారతదేశ అతిపెద్ద అగ్రి చైన్ ఎనేబులర్ సమున్నతి ప్రకటించింది. భారత్ ఎఫ్‌పిఒ ఫైండర్ అనేది ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ కు సంబంధించిన ఒక సమగ్ర ఎన్సైక్లోపీడియా. దేశవ్యాప్తంగా 42 వేల ఎఫ్ పీఓలు జాబితా చేయబడ్డాయి. రైతులు, పరిశోధకులు, ఎన్జీఓలు, వాటాదారు లకు క్లిష్టమైన డేటాతో సాధికారత కల్పించడం, ఎఫ్ పీఓల ప్రాచుర్యాన్ని మెరుగుపరచడం, భారతదేశ వ్యవ సాయ పర్యావరణ వ్యవస్థకు మద్దతు ఇవ్వడాన్ని ఈ ప్లాట్‌ఫామ్ లక్ష్యంగా పెట్టుకుంది. హెచ్ఐసీసీ నోవా టెల్‌లో జరిగిన సమున్నతి 4వ జాతీయ సమావేశం సందర్భంగా భారత్ ఎఫ్ పీఓ ఫైండర్ ప్రారంభించబడింది. ఎఫ్ పీఓ సదస్సులో జరిగిన ప్రారంభోత్సవంలో సమున్నతి డైరెక్టర్ ప్రవేశ్ శర్మ మాట్లాడుతూ భారత్ ఎఫ్ పీఓ ఫైండర్‌ను ఎఫ్ పీఓల కోసం భారతదేశ గూగుల్ అని పేర్కొన్నారు. ఈ ప్లాట్‌ఫామ్ భారతదేశ మొట్ట మొదటి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్షియేటివ్, ఇది భారతదేశ ఎఫ్ పీఓలను ఒకే డిజిటల్ పైకప్పు క్రిందకు తీసుకువస్తుంది అని ఆయన అన్నారు. సమున్నతి సీఈఓ, వ్యవస్థాపకులు అనిల్ కుమార్ ఎస్జీ మాట్లాడుతూ వ్యవసాయంలో డిజిటల్ పరివర్తన కొనసాగుతోంది. దీనికి కేంద్రబిందువుగా భారత్ ఎఫ్ పీఓ ఫైండర్ ఉండనుంది. వ్యవసాయ ఉత్పత్తి, మార్కెట్ యాక్సెస్ మరియు ఫైనాన్స్‌లో ఉన్నత స్థాయిని సాధించడానికి చిన్న, సన్నకారు రైతులను సమీకరించడంలో ఎఫ్ పీఓ లు కీలక పాత్ర పోషిస్తున్నందున, ఈ ప్లాట్‌ఫామ్ వారి వృద్ధికి తోడ్పడే వాటాదారులతో కనెక్ట్ అయ్యే సామర్థ్యాన్ని బలోపేతం చేస్తుంది అని అన్నారు.

ఈ సందర్భంగా, సమున్నతి వ్యవస్థాపకులు, సీఈఓ అనిల్ కుమార్ ఎస్జీ ఫైనాన్సింగ్ క్లైమేట్ స్మార్ట్ అగ్రికల్చర్ పై ఒక సంచలనాత్మక శ్వేతపత్రాన్ని ఆవిష్కరించారు. భారతదేశ వ్యవసాయ రంగం తన సుస్థిరత లక్ష్యాలను చేరుకోవడంలో కీలకమైన దశ అయిన వాతావరణాన్ని తట్టుకునే వ్యవసాయ పద్ధతు లకు ఆర్థిక సహాయాన్ని వేగవంతం చేయడానికి అవసరమైన వ్యూహాలను ఈ శ్వేతపత్రం వివరిస్తుంది. ప్రారంభోత్సవంలో భారత ప్రభుత్వ వ్యవసాయ రైతు సంక్షేమ అదనపు కార్యదర్శి ఫైజ్ అహ్మద్ కిద్వాయ్ మాట్లాడుతూ భారత వ్యవసాయం యొక్క భవిష్యత్తు పెరుగుతున్న జనాభాకు ఆహార భద్రతను నిర్ధారిస్తూ మారుతున్న వాతావరణాలకు అనుగుణంగా మారే సామర్థ్యంలో ఉంది. ఈ మార్పును సాధించేలా చేయడం లో ఎఫ్ పీఓలు కీలకమైనవి. ఎందుకంటే మన రైతుల ఆర్థిక, పర్యావరణ శ్రేయస్సును నిర్ధారిస్తూ సుస్థిర పద్ధతులను ఉన్నత స్థాయిలో అమలు చేయగల శక్తి వాటికి ఉంది. మనం శీతోష్ణస్థితి మార్పులను తట్టుకో గలిగే వ్యవసాయం కోసం ఫైనాన్సింగ్‌ను వేగవంతం చేయాలి. సమగ్ర, స్థితిస్థాపక వ్యవసాయ రంగానికి కృషి చేయాలి అని అన్నారు. నాబార్డ్ సీజీఎం డాక్టర్ ఏవీ భవానీ శంకర్ భారతదేశంలోని ఎఫ్ పీఓలను మార్కెట్‌కు అనుసంధానించడం ద్వారా వాటిని శక్తివంతం చేయడం మరియు సుస్థిర వ్యవసాయ విధానాలకు సంబంధించి సమున్నతిని అభినందించారు.

## వరద బాధితులకు ఒకరోజు సహాయాన్ని సి.ఎం. సహాయ నిధికి విరాళం ప్రకటించిన ఉద్యోగుల జే.ఏ.సి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃరాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు,ఉపాధ్యాయులు,పెన్షనర్ల జాయింట యాక్షన్ కమిటీ స్టీరింగ్ కమిటీ మంగళవారం ఉదయం టి.ఎన్.జి.ఓ. కేంద్ర సంఘం కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలు,వరదల కారణంగా జరిగిన ఆస్తి,ప్రాణ నష్టాలను ,పంట నష్టాలను దృష్టిలో ఉంచుకుని,అస్తవ్యస్థమైన జన జీవనాన్ని ఆదుకోవడానికి,రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సహాయక చర్యలకు మద్ధతుగా మానవతా ధృక్పథంతో స్పందించి,రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి మేమున్నాం అంటూ రాష్ట్ర ఉద్యోగుల తరపున (205 ప్రదాన సంఘాల) జే.ఏ.సి. పక్షాన ఒక రోజు మూల వేతనాన్ని రూ.130 కోట్లు సి.ఎం. సహాయ నిధికి జమచేయడానికి తీర్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జే.ఏ.సి. అధ్యక్షులు మారం జగదీశ్వర్,సెక్రెటరి జనరల్ ఏలూరి శ్రీనివాస్‌రావు,రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు వంగా రవీందర్‌రెడ్డి,పి.ఆర్.టి.యు. అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డి,జే.ఏ.సి.నాయకులు ఎస్.ఎం. ముజీబ్ హుస్సేనీ,



సత్యనారాయణ,మధుసూదన్‌రెడ్డి,చావా రవి,మణిపాల్‌రెడ్డి,సదానందం గౌడ్,కె. గౌతమ్‌కుమార్,పార్వతి,సత్యనారాయణ,చంద్రశేఖర్‌గౌడ్,స్థిత ప్రజ్ఞ, లక్ష్మయ్య,ఆశోక్,గడ్డం జ్ఞానేశ్వర్,కస్తూరి వేంకటేశ్వర్లు,సత్యనారాయణ గౌడ్, దామోదర్‌రెడ్డి, గాజుల నర్సయ్య,నవనీతరావు,అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# నాసిరకంగా అందుగుల రైతువేదిక నిర్మాణం

▶▶ ఆదరబాదర పైకప్పు పనులు పూర్తిచేసి చేతులు దులుపుకున్న కాంట్రాక్టర్ ▶▶ రూ.22 లక్షల నిధులతో నిర్మించినా.. రైతులకు ఉపయోగపడని వైనం ▶▶ ఈదురుగాలులకు పైకప్పు రేకులు ఊడిపడి రెండు నెలలు గడుస్తున్నా..పట్టించుకోని తీరు ▶▶ చేసేది లేక గ్రామపంచాయతిలోనే రైతులకు సేవలందిస్తున్న ఏఇఓ ▶▶ ఈనెల 5న అందుగులలో రైతురుణమాఫీపై స్పెషల్ డ్రైవ్






మాడ్గుల, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 03): రైతులకు వ్యవసాయశాఖ సేవలను చేరువచేసేందుకు గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హాయంలో మాడ్గుల మండలంలో వ్యవసాయ క్లస్టర్లలో 7 రైతువేదికలు నిర్మించారు. వ్యవసాయశాఖ, జాతీయ ఉపాధిహామి పథకం సంయుక్త నిధులు సుమారు 22 లక్షల రూపాయలతో పూర్తిచేసిన ఈ రైతువేదికల్లో అందుగుల గ్రామంలో నిర్మించిన రైతువేదిక భవనం గోడలతో పాటు పైకప్పు సైతం నాసిరకంగా నిర్మించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. మండలంలోని మాడ్గుల, కొల్కులపల్లి , నాగిల్ల, కలకొండ, ఇర్విన్, బ్రాహ్మణపల్లి వ్యవసాయ క్లస్టర్లలో నిర్మించిన రైతువేదికలు బాగానే ఉన్నా... ఒక్క అందుగుల రైతువేదికను మాత్రం సదరు నిర్మాణ కాంట్రాక్టర్ ఆదర బాదరగా పూర్తిచేసి బిల్లులు తీసుకొని చేతులు దులుపుకోవడంతో చిన్నపాటి ఈదురుగాలులకే తమ గ్రామ రైతువేదిక పైకప్పు రేకులు ఎగిరి కిందపడ్డాయని స్థానికులు విమర్శిస్తున్నారు. దీంతో రైతులకు వ్యవసాయశాఖ సలహాలు, సూచనలు అందించాల్సిన క్లస్టర్ ఏఈఓలు గత రెండునెలలుగా దెబ్బతిన్న రైతువేదిక నుండి కాకుండ స్థానిక గ్రామపంచాయతి కార్యాలయంలోనే అందుబాటులో ఉంటున్నారు. రైతువేదిక పైకప్పు దెబ్బతిని రెండు నెలలుగా ఇటు ఏఈఓలు, అటు క్లస్టర్ పరిధిలోని వివధ గ్రామాలు, తాండాల రైతులు ఇబ్బందులు పడుతున్నా నిర్మాణ కాంట్రాక్టర్‌చే తిరిగి మరమ్మత్తులు చేయించడంలో సంబంధితశాఖ అధికారులు ఉదాసీనతగా వ్యవహరిస్తున్నట్లు అందుగులతో పాటు క్లస్టర్ పరిధిలోని వివిధ గ్రామాలు, తాండాల రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈదురుగాలులకు దెబ్బతిన్న అందుగుల రైతువేదిక పైకప్పుతో పాటు గోడలకు వెంటనే మరమ్మత్తు చేపట్టి రైతులకు అందుబాటులోకి తెచ్చేలా వ్యవసాయశాఖ జిల్లా ఉన్నతాధికారులు చొరవచూపాలని స్థానికులు కోరుతున్నారు.

## కమ్యూనల్ రౌడీషీటర్స్‌కు కౌన్సిలింగ్ నిర్వహించిన సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. జి. చంద్రమోహన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃరాబోవు గణేష్ ఉత్సవాలు,మిలాద్ ఉన్ నబీ పండుగలను పురస్కరించుకుని,ముందు జాగ్రత్త చర్యగా మంగళవారం సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. జి. చంద్రమోహన్ ప్రత్యేకంగా తన కార్యాలయంలో 14 మంది కమ్యూనల్ రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డి.సి.పి. చంద్రమోహన్ మాట్లాడుతూ కమ్యూనల్ రౌడీషీటర్లు సత్ ప్రవర్తనతో మెలగాలని,ఏమాత్రం పండుగల్లో అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో గోల్కొండ డివిజన్ ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్,కుల్సుంపురా డివిజన్ ఏ.సి.పి. మునవర్,గోషామహల్ డివిజన్ ఏ.సి.పి. వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అవినాష్ కాలేజీ ఆధ్వర్యంలో సి.సి. కెమెరాలను ప్రారంభించిన ఈస్ట్ జోన్ డి.సి.పి.బి. బాలస్వామి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃసుల్తాన్‌బజార్ బడిచౌడిలోని అవినాష్ కాలేజీ యాజమాన్యం తరపున నేను సైతం కార్యక్రమంలో భాగంగా 85 సి.సి.కెమెరాలను ఏర్పాటు చేసింది. ఈ కెమెరాలను మంగళవారం మధ్యాహ్నం ఈస్ట్ జోన్ డి.సి.పి. బి. బాలస్వామి ప్రత్యేకంగా అవినాష్ కాలేజీకి విచ్చేసి,సి.సి. కెమెరాలను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని సి.సి. కెమెరాలకు జియో టాగ్డ్ చేసినట్లు,అవినాష్ కళాశాల యాజమాన్యం ముందుకు వచ్చి 85 సి.సి. కెమెరాలను సమర్పినందుకు ప్రత్యేకంగా కళాశాల యాజమాన్యంకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ సమావేశంలో అదనపు డి.సి.పి. జె. నర్సయ్య,సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ ఎస్. శ్రీనివాస చారీలు పాల్గొన్నారు.

## సెంట్రల్ జోన్ గణేష్ మండపాల ఆర్గనైజర్ల సమావేశంలో పాల్గొన్న డి.సి.పి. ఆకాంక్ష్ యాదవ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃసెంట్రల్ జోన్ గణేష్ మండపాల ఆర్గనైజర్ల సమావేశం మంగళవారం సాయంత్రం నాంపల్లి పబ్లిక్ గార్డెన్ ఏదురుగాఉన్న రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ సమావేశానికి సెంట్రల్ జోన్ డి.సి.పి. ఆకాంక్ష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ మండపాల ఆర్గనైజర్లు మండపాలవద్ద నిత్యం అప్రమత్తంగా ఉండాలని, ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉండరాదని,వినాయక ప్రతిష్ట అనంతరం నిమజ్జనంవరకు సేఫ్టీ,భద్రత ప్రమాణాలను పాటించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు డి.సి.పి. ఆనంద్,అబిడ్స్ డివిజన్ ఏ.సి.పి. చంద్రశేఖర్,సైఫాబాద్ డివజన్ ఏ.సి.పి. సంజయ్‌కుమార్,చిక్కడపల్లి డివిజన్ ఏ.సి.పి. రమేష్‌కుమార్‌తోపాటు పలువురు ఇన్‌స్పెక్టర్లు, అదనపు ఇన్‌స్పెక్టర్లు,ఎస్.ఐ.లు పాల్గొన్నారు.